ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 82 | ఆదివారం 21 డిసెంబర్, 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati




## జగన్ పాలనలో ప్రజలకూ, రాష్ట్రానికీ
# మేలు జరిగింది

- అధికారం వున్నా లేకున్నా జనం జగన్ వెంటే..
- ప్రజలకు మేలు చేసేది జగన్ ఒక్కడే..
- కోట్ల మంది జగన్‌పై ఆ నమ్మకం పెట్టుకున్నారు..
- వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకల్లో సజ్జల...



**తాడేపల్లి, డిసెంబర్ 20 :**
తన ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు ఎంత మేలు చేయాలో అంతా చేశారని.. మళ్ళీ అధికారంలోకి రాగానే చేయాల్సిన కార్యక్రమాలకు కూడా ప్లానింగ్ చేసుకున్నారని వైఎస్సార్సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం తాడేపల్లి కుంచనపల్లిలో జరిగిన వైఎస్ (మిగతా 2లో)

## పేదలకు ఏమాత్రం ఉపయోగం లేని
# జీ రామ్‌జీ బిల్లు

- పాత పద్దతిలోనే ఉపాధి హామి కొనసాగాలి..
- సిపిఎం నేత బివి రాఘవులు డిమాండ్..




పూర్తి వివరాలు.. 2లో



# 2029 నాటికి ఏపిలో ప్లాస్టిక్ రహితం

- ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రియ..
- ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యం..
- స్వచ్ఛ భారత్ కార్యక్రమం సమయంలో ప్రధాని తనకో బాధ్యతను అప్పగించారు...
- స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు..

**అనకాపల్లి, డిసెంబర్ 20 :**
2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 86 మెట్రిక్ టన్నుల చెత్త ఉంచి పోయిందని.. అక్టోబర్ 2 నాటికి ఆ చెత్త తొలగించామని తెలిపారు. ఫిబ్రవరి 15 నాటికి ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రియ 100 శాతం పూర్తి చేస్తామని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఇందులో భాగంగా తాళ్ళపాలెంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం సమయంలో ప్రధాని తనకో బాధ్యతను అప్పగించినట్లు చెప్పారు. అన్ని రాష్ట్రాల సీఎంలతో సమగ్ర చర్చ జరిపి నిర్వహణ అప్పగించారన్నారు. ఏ కార్యక్రమం అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయాలు సాధించగలమని చెప్పుకొచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముందుండి నడిపించేది గ్రీన్ సోల్జర్లని.. వారికి అభివాదాలు తెలియజేశారు. రీసైకిల్ ఏకానమి సృష్టించామని.. అందరి ఆరోగ్యం కోసం ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ ను కంపోస్ట్ యూరియాగా మారుస్తున్నారని దీని వల్ల రైతులకు దిగుబడి పెరుగుతోందన్నారు. పారిశుద్ధ్య (మిగతా 2లో)

## రౌడీయిజం చేయాల్సి వస్తే కాలుకి కాలు
# చేయికి చేయి తీస్తాం

- ప్రజల కోసం కూటమిగా కలసి సాగుతున్నాం..
- మీ ఉడత బెదిరింపులకు భయపడేది లేదు..
- వైకాపా నేతలకు డిప్యూటి సిఎం పవన్ ఘాటు హెచ్చరిక...
- పొట్టి శ్రీరాములు జలధార పథకానికి పెరవలిలో శ్రీకారం...



**కాకినాడ, డిసెంబర్ 20 :**
వైకాపా రౌడీలకు యోగి ఆదిత్యనాథ్ వంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సి ఉందని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ప్రాజెక్టు ఎందుకు ఆలస్యమవుతుందంటూ వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడూ బెదిరింపులకు భయపడలేదు. దౌర్జన్యాలకు దిగుతూ మళ్లీ వస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారు. (మిగతా 2లో)

## సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల
# ధాన్యం సేకరణ

- ఇప్పటికే 28లక్షల34 వేల మెట్రిక్ టన్నులు పూర్తి ..
- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



**విజయవాడ, డిసెంబర్ 20 :**
రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పర్యటించారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి (మిగతా 2లో)

## ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో
# ముస్తాబుకు శ్రీకారం

- ప్రతి విద్యార్థీ తప్పకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి...
- తాళ్లపాలెం సాంఘిక సంక్షేమ స్కూల్‌లో విద్యార్థులతో మాటామంతీ..
- పిల్లల బంగారు భవిష్యత్తుకు నాదీ బాధ్యత.. సిఎం..



**అనకాపల్లి, డిసెంబర్ 20 :**
పిల్లల బంగారు భవిష్యత్తుకు తనది బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు. అక్కడి గురుకుల పాఠశాలలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో శనివారం ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా దీన్ని చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. మరోవైపు చంద్రబాబు తాళ్లపాలెంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కాలినడకన వెళ్లి గ్రామంలో స్వచ్ఛత పనులను పరిశీలించారు. అంతకు ముందు తాళ్లపాలెం వచ్చిన చంద్రబాబుకు తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద ఆయనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బండారుసత్యనారాయణమూర్తి తదితరులు (మిగతా 2లో)

## రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల అర్జీలకు
# తక్షణమే పరిష్కారం

## ప్రజాదర్బార్ సమస్యలపై మంత్రి లోకేశ్ తక్షణ ఆదేశాలు



**అమరావతి, డిసెంబర్ 20 :**
మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 79వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోసం సిబ్బందికి అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీలో మెడికల్ అన్ ఫిట్ అయిన 170 మంది ఉద్యోగుల పిల్లలకు తగిన ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని బాధితులు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. .6 వేలకు పైగా ఓటర్లు కలిగిన అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం కొండూరు పంచాయతీని విభజించాలని గ్రామస్థులు నారా లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులమనే కక్షతో వైకాపా హయాంలో అప్పటి ఎమ్మెల్యే ప్రోద్బలంతో తమపై నమోదు చేసిన అక్రమ కేసులను రద్దు చేయాలని అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం ఆవులదట్ల గ్రామానికి చెందిన గొల్ల బ్రహ్మానందం విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా పెదరావిపాడులో తమ రెండున్నర ఎకరాల భూమిని వైకాపాకు చెందిన బి.నాగిరెడ్డి, బి.శివరామిరెడ్డి ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని ముండ్లమూరు మండలం నాయుడుపాలెంకు చెందినమండలం నాయుడుపాలెంకు చెందిన ఎమ్.శారదాంబ, ఎమ్.సునీత కోరారు. ఆయా అర్జీలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## బిజెపిలోకి చేరిన
# నటి ఆమని

## మోదీ నాయకత్వంపై విశ్వాసంతో చేరినట్లు వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్ 20 :**
టాలీవుడ్ సీనియర్ నటి ఆమని రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. శనివారం ఆమె అధికారికంగా భారతీయ జనతా పార్టీ లో చేరారు. (మిగతా 2లో)





నిజాంకు నిత్యావసర వస్తువులు అందిస్తున్న రాధా యాదవ్
నిజాం కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న

## పేద కుటుంబానికి నిత్యావసర వస్తువులు పంపిణీ

**వైకాపా నాయకురాలు చంద్రగిరి రాధా యాదవ్..**

**గుత్తి, డిసెంబర్ 20:**
గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్ వంకగడ్డ బీసీ కాలనీలో నివాసం ఉండే కుటుంబానికి వైసిపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధా యాదవ్ శనివారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. కాలనీకి చెందిన నిజామ్ కొంతకాలంగా అనారోగ్యానికి గురైయ్యాడు. అతని కాలుకు గాయం కావడంతో వైద్యులు చికిత్స చేసి తొలగించారు. దీంతో అతను ఇంటిలో అచేతనంగా ఉంటున్నాడు. కుటుంబం గడవడం కూడా కష్టంగా ఉంటోంది. విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధా యాదవ్ ఆయన ఇంటికి వెళ్లి నిజాంను పరామర్శించారు. 25 కిలోల సోనామసూరి బియ్యం బస్తా, 2.వంట నూనె పాకెట్లు, కందిపప్పు, శనగపప్పు, పంచదార, పాలు తదితర నిత్యవసర వస్తువులను అందజేసి సి.రాధా యాదవ్ దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

## 26న సీపీఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాం

**సిపిఐ మండల కార్యదర్శి వెంకట్రాముడు యాదవ్..**

**యాడికి, డిసెంబర్ 20 :**
డిసెంబర్ 26న సీపీఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వెంకట్రాముడు యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో సీపీఐ నాయకులు నాయకులు పెద్దవడుగూరు నారాయణ, సీపీఐ మండల కార్యదర్శి వి.వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ పేద,బడుగు,బలహీన వర్గాల కోసం 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ పురుడుపోసుకుందన్నారు. అనాటి నుండి నేటివరకు అలుపుఎరగని పోరాటాలు చేస్తోందన్నారు. శివాయజమా భూములు, నివేశన స్థలాలు, కార్మికుల హక్కుల కోసం మిలిటెంట్ పోరాటాలు చేసి పేదలకు అందించడంలో అగ్రభాగాన ఉందిదన్నారు. ఉపాది హామీ పథకం, సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉన్నాయంటే కమ్యూనిస్టుల పోరాటమే కారణమన్నారు. పేదవానికి సెంటుభూమి, పక్కాఇల్లు, హెక్టారు భూమి కావాలని సీపీఐ ఎర్రజెండా పోరాటాంలో ముందుంటుందన్నారు. ఈనెల 26న మండల కేంద్రములో సీపీఐ శతజయంతి ఉత్సవాలలో అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి కుటుం బ సభ్యులను సత్కరించుకుని సీపీఐ త్యాగాలను ముందుకుతీసుకెళ్ళి పోరాటాలను బలోపేతం చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎఐటీయుసి మండల కార్యదర్శి ఉశేన్ పీరా, రంగనాయకులు, సుధాకరగౌడు, అంజి, నాగేంద్ర, శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున పాల్గొన్నారు.

## అన్ని భూ సమస్యల పరిష్కారానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తహసీల్దార్ బ్రహ్మయ్య ..**



**కనేకల్ డిసెంబర్ 20:**
కనేకల్ తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చు నని తాసిల్దార్ బ్రహ్మయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలో, మండల పరిధిలో ఎటువంటి భూ సమస్యలు తగాదాలు, ఇప్పటివరకు పరిష్కారం కాని సమస్యలు ఉన్నప్పటికీ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా పరిష్కరించుకోవచ్చని ప్రజలకు సూచించారు. ఒకవేళ కనేకల్ స్థాయిలో పరిష్కారం కానిపక్షంలో కళ్యాణదుర్గం డివిజన్ ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అర్జీలు సమర్పించుకోవచ్చున్నారు. అంతేకానీ అనేక వేయ ప్రయాసాలు ఎదుర్కొని అనంతపురం లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం కి వెళ్ళనవసరం లేదని అన్నారు. దీనివల్ల సమయం, డబ్బు వృధా అవుతుంది తప్ప సమస్య పరిష్కారం కాదన్నారు. కనేకల్ తాసిల్దార్ కార్యాలయానికి రాని గ్రామ రైతులు ఆయా గ్రామాల సచివాలయాలలో ఫిర్యాదు చేసుకోవచ్చున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఇలాంటి అవకతవకలు లంచాలకు తావు లేకుండా చేయాలని సంకల్పంతో ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. కాబట్టి ప్రజలు, రైతులు ఈ అవకాశం సద్వినియోగపరచుకోవాలన్నారు.

## గేట్స్‌లో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**గుత్తి, డిసెంబర్ 20:**
పట్టణ శివారులోని ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గుత్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉమాదేవి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ దేశాభివృద్ధి యువత చేతుల్లోనే ఉంది. అదీ డ్రగ్స్ నివారణతో సాధ్యం అని పేర్కొన్నారు.అలాగే విద్యార్థులతో ఆత్మీయంగా సంభాషించి, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లు సమాజంలో నైతిక విలువలను దెబ్బతీస్తాయని చెప్పారు. విద్యార్థులు మంచి పౌరులుగా మారి, స్వచ్ఛమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, ఎండీ రఘునాథరెడ్డి, డైరెక్టర్ శ్రీ వాణి,ఏవో ఇంతియాజ్ బాషా, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ ఉమాదేవి




డ్రగ్స్ నిర్మూలనపై కరపత్రం విడుదల చేస్తున్న కళాశాల యాజమాన్యం, ఎక్సైజ్ సీఐ ఉమాదేవి



హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్న ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి . పోలీసు సిబ్బంది

# వాహనాదారులు రహదారి నియమాలు పాటించాలి

**హెల్మెట్‌తో ప్రయాణిస్తాం.. సురక్షితంతో ఇంటికి చేరుతాం.. హెల్మెట్ ధరింపుపై యాడికిలో బైకు అవగాహన ర్యాలీ.. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి..**

**యాడికి, డిసెంబర్ 20 :**
వాహనాదారులు రహదారి నియమాలను తప్పనిసరిగా పాటించాలని తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి అన్నారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు శనివారం యాడికిలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో హెల్మెట్ ధరింపుపై బైకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. జెండా ఊపి ర్యాలీని ఏఎస్పీ రోహిత్ కుమార్ ప్రారంభించారు. ర్యాలీలో ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరితోపాటు యాడికి సీఐ శ్రీనివాసులు. ఎస్సై వెంకటరమణ పోలీస్ సిబ్బంది, సిమెంట్ కర్మాగారం సెక్యూరిటీ అధికారులు, సిబ్బంది ప్రజలు స్వచ్ఛందంగా హెల్మెట్ ధరించి పాల్గొన్నారు ఈ ర్యాలీ పోలీస్ స్టేషన్ వద్ద నుండి పాత పోలీస్ స్టేషన్ బస్టాండ్, వైయస్సార్ సర్కిల్ మీదుగా కోన రోడ్డు సర్కిల్ వరకు చేరి తిరిగి పోలీస్ స్టేషన్ చేరింది.

ఈ సందర్భంగా ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం వల్ల ఇంటికి సురక్షితంగా చేరుతామని, ప్రతి ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ప్రయాణం చేయాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని, భద్రతే ప్రధాన లక్ష్యంగా వాహనాలు నడపాలని సూచించారు. రైతులు తమ పొలాల్లోకి వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. మీరు కరెక్ట్ గా ఉన్నా ఎదుటి వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురి చేసే అవకాశముంటుందన్నారు. చిన్న ద్విచక్ర వాహనాలైనా హెల్మెట్ పెట్టుకోవడం సురక్షితమన్నారు. చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలు యువరాదని ఇది నేరమని తెలిపారు అలాగే వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరూ లైసెన్సు తప్పనిసరిగా ఉండాలని హెల్మెట్ ధరించాలని ఇలా లేని వారిపై పోలీసులు తనిఖీ పట్టుబడిన వారిపై ఫైన్లు వేయడం జరుగుతుందని ప్రజలు వీటి అన్నిటిని దృష్టిలో ఉంచుకొని హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం వలన కుటుంబంతో సురక్షితముగా ఉండొచ్చు అన్నారు. ఈ అవగాహన ర్యాలీలలో సీఐ శ్రీనివాసులు, ఎస్సై వెంకటరమణ ఏఎస్ఐ వెంకటేష్.విజయ గౌరీ. హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ రెడ్డి. శివ గౌడ్ పోలీస్ సిబ్బంది. సిమెంట్ కర్మాగారం సెక్యూరిటీ సిబ్బంది.యాడికికి చెందిన వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.




బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి.



యాడికి పోలీస్ స్టేషన్లో హెల్మెట్ ధరించడం వలన కలిగే ఉపయోగాలు వివరిస్తున్న ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి

## వినియోగదారుల ఫోరం పోటీల్లో కనేకల్ మండల విద్యార్థినిల ప్రతిభ

**కనేకల్, డిసెంబర్ 20 :**
పట్టణంలోని ఏపీ మోడల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రితిక జిల్లా స్థాయిలో నిర్వహించిన వినియోగదారుల ఫోరం పోటీలలో సైన్స్ రైటింగ్ ఇంగ్లీషులో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. అదేవిధంగా ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ప్రియాంక స్పీచ్ తెలుగు మీడియంలో జిల్లాలో ప్రథమ స్థానంలో విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. అదేవిధంగా మండల స్థాయిలో జరిగిన పోటీలలో వీరికి అత్యుత్తమ జడ్జిగా వ్యవహరించిన రామాంజనేయులు సివిక్స్ లెక్చరర్ అలాగే గురు ప్రసాద్ హిస్టరీ లెక్చరర్ జూనియర్ కాలేజ్ కనేకల్లో లెక్చరర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాసరావు మండల స్థాయిలో జడ్జిగా వ్యవహరించి మంచి ఉత్తమ ఫలితాలను సాధించడం జరిగింది. కనేకల్ నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఇద్దరు చిన్నారులను మండల విద్యాశాఖ అధికారులు భవాని శంకర్, లక్ష్మణులు చిన్నారులను అభినందించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.



మోడల్ పాఠశాల విద్యార్థిని రితిక



యారగుంట జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ప్రియాంక

# రోడ్డు ప్రమాదంలో దంపతుల దుర్మరణం

**ఆగివున్న వాహనాన్ని ఢీకొన్న కారు అపస్మారకస్థితిలో ఇద్దరు .. సంఘటనా స్థలాన్ని పరిశీలించి జిల్లా ఎస్పీ జగదీష్ ..**

**పామిడి, డిసెంబర్ 20:**
కర్ణాటక రాష్ట్రం చిక్‌బళ్లాపూర్ నుండి మంత్రాలయం వెళ్తున్న కారు రోడ్డు పక్కన ఆగివున్న వాహనాన్ని ఢీ కొట్టడంతో దంపతులు దుర్మరణం చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. కారులో ప్రయాణిస్తున్న ఏ.ఆర్.వెంకటాచార్ (66) అతని భార్య గీతమ్మ (58) దుర్మరణం చెందగా వారి కుమారుడు విష్ణు, డ్రైవర్ నరసింహ తీవ్రగాయాలతో అపస్మారకస్థితికి వెళ్లారు. కోడలు అక్షిత గాయపడ్డారు. ఈ సంఘటన పట్టణ శివారు ప్రాంతం నీలూరు క్రాస్ జాతీయరహదారిపై శనివారం వేకువజామున చోటుచేసుకుంది. సంఘటనకు సంబందించి మృతుల బంధువులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలావున్నాయి. చిక్ బళ్లాపూర్ ప్రాంతం గావిగాహళ్ళికి చెందిన ఏ.ఆర్.వెంకటాచార్, అతని భార్య గీతమ్మ, వారి కుమారుడు కోడలు విష్ణు, అక్షిత కారులో మంత్రాలయం బయలుదేరారు. నీలూరు క్రాస్ జాతీయ రహదారిపై వేకువజామున మంచు కారణంగా డ్రైవర్ నరసింహకు ముందున్న వాహనం కనిపించకపోవటంతో వేగంగా ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ఏ.ఆర్.వెంకటాచార్, గీతమ్మ అక్కడికక్కడే మృతి చెందగా విష్ణు, డ్రైవర్ నరసింహకు తీవ్రగాయాలయ్యాయి. అక్షిత స్వల్పంగా గాయపడ్డారు. ఏ.ఆర్.వెంకటాచార్, గీతమ్మ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్ నరసింహను గుత్తి, విష్ణును అనంతపురం తరలించారు. ఏ.ఆర్.వెంకటాచార్ వారి ప్రాంతంలోని ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు కాగా విష్ణు బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి జరిగిన ప్రమాద తీరుపై గుంతకల్లు డిఎస్పీ శ్రీనివాస్, పామిడి ఇంచార్జ్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ రవిప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై పలు సూచనలు చేశారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.



మృతులు ఏ.ఆర్.వెంకటాచార్, గీతమ్మ



ఏ.ఆర్.వెంకటాచార్, గీతమ్మల (ఫైల్ ఫోటో)



ప్రమాదంలో ధ్వంసమైన కారు. సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ జగదీష్.



ఆత్మకూరులో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించిన దృశ్యం

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

**ఆత్మకూరు ,డిసెంబర్ 20:**
ఆత్మకూరు మండల కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. జడ్పీ హైస్కూల్ నుండి పి.యాలేరు రోడ్డు సర్కిల్ వరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గురించి నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో కలుపు మొక్కలు తొలగించారు. అపరిశుభ్రంగా ఉన్న కాలువలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి లక్ష్మీనరసింహ,డిప్యూటి ఎంపీడీఓ సాదిక్ వలి ఎంఈఓ నరసింహ రెడ్డి, హెచ్ఎం లక్ష్మీ దేవి, డాక్టర్ సబిహాసుల్తానా, డాక్టర్ భార్గవి, ఏపీ ఓ వెంకట నారాయణ, వెలుగు సిబ్బంది, గ్రామ పెద్దలు శ్రీనివాసులు, శశాంక్ చౌదరి, ఓబుళపతి, ఆనంద్ మహిళా సంఘాల వారు విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

## నఖాబ్ హిజాబ్‌కు మద్దతుగా సిపిఐ ర్యాలీ

**కనేకల్, డిసెంబర్ 20:**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆల్ ఇండియా తంజిమే ఏ ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన నఖాబ్ హిజాబుకు మద్దతుగా మండల సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సిపిఐ కార్యదర్శి గౌస్ పేరు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పాట్నాలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించారని బీహార్ రాష్ట్రంలో కొత్తగా ఆయుష్ వైద్య డాక్టర్లుగా నియమితులు అయినా డాక్టర్లకు నియామక పత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా ముస్లిమ్స్ మహిళా డాక్టర్ అయేషా నుస్రత్ పర్వీన్ మైనారిటీ మహిళ వైద్యురాలు ముస్లిం సాంప్రదాయ ప్రకారం ఈ జాబ్ ధరించి ఆ సభలో పాల్గొనడం జరిగింది. నియామక పత్రాలను డాక్టర్లుకు అందించే క్రమంలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ డాక్టర్ ముస్రత్ పర్వీన్ ముస్లిం సాంప్రదాయ%శీ% ప్రకారం హిజాబ్ ధరించి ఉన్నది ఆమె ధరించిన హిజాబ్ నఖబోని లాగడం సిగ్గుచేటు అన్నారు. అత్యున్నత పదవిలో ఉన్న బీహార్ ముఖ్యమంత్రి ఇలాంటి తప్పు చేసినందుకు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ మనదేశంలో మహిళలు అర్ధరాత్రి సమయంలో ఒంటరిగా తిరిగే స్వేచ్ఛ మన దేశంలో ఉండాలని రావాలని అంబేద్కర్‌కి కొన్ని సూచనలు ఇచ్చారన్నారు. ఒకరి మతం గురించి చెడుగా మాట్లాడవద్దని ఎవరి మతం వారు సంప్రదాయ పద్ధతులతో నడుచుకోవాలన్నారు. బీహార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని లేనిపక్షంలో ముస్లింలు మూకుమ్మడిగా ర్యాలీలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ సహాయ కార్యదర్శి ముల్లా సర్వస్వలి బషీర్ అహ్మద్ ఏపీ రైతు సంఘం కనేకల్ మండల అధ్యక్షుడు షఫీ మహమ్మద్ దళిత హక్కుల సమితి మండల కార్యదర్శి జనార్ధన్ తిప్పయ్య తిప్పేస్వామి ఇన్సాఫ్ కమిటీ కనేకల్ మండల నెంబర్ జిలాన్ కొత్తపల్లి లక్ష్మన్న కొత్తపల్లి తిప్పేస్వామి దాదా పీర్ రియాజ్ అసిఫ్ కాసిం మండల సహాయ కార్యదర్శి సర్మస్ బి సలీమా రిహానా పాల్గొన్నారు.



స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని పరిశీలిస్తున్న జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు

## ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాలు తనిఖీ

**జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు..**

**గుత్తి, డిసెంబర్ 20:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్, ఎఫ్ ఎల్ ఎన్ పథకం నిర్వహణపై జరుగుతున్న ఉపాధ్యాయుల సమావేశాలను శనివారం రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు పరిశీలించారు. ఏపీ మోడల్ స్కూల్ మరియు కోట ఉన్నత పాఠశాలలో జరుగుచున్న ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాలను పరిశీలిస్తూ రాబోయే పదవ తరగతి ఫలితాలు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలాగా ప్రతి ఒక్క సబ్జెక్టు టీచర్లు కృషి చేయాలనీ కోరారు. ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు జరుగుచున్న ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం కూడా విజయవంతం చేయాలని,75రోజుల ప్రణాళిక ముగిసేలోగా ప్రతి పాఠశాల నూరు శాతం ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యా శాఖ అధికారి మల్లారెడ్డి, మండలం విద్యా శాఖ అధికారులు రవి నాయక్, మనోహర్ పాల్గొన్నారు.



స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని పరిశీలిస్తున్న జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు

# శాంతియుతంగా సంగాలప్పస్వామి గొల్లపల్లి పర్యటన

**వందేళ్ల వివాదం.. సుప్రీం తీర్పు.. 40 ఏళ్ల తర్వాత గ్రామోత్సవం.. భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికిన గొల్లపల్లి వాసులు .. పోలీసుల పటిష్ట బందోబస్తు మధ్య క్షేమంగా యర్రాయపల్లికి చేరిక..**

**బత్తలపల్లి, డిసెంబర్ 20:**
దశాబ్దాల నాటి వివాదం.. అత్యున్నత న్యాయస్థానం తీర్పు.. ఉత్కంఠ రేపిన వాతావరణం.. వీటన్నిటిని మధ్య ఉమ్మడి అనంతరం జిల్లా పోలీసు యంత్రాంగం అత్యంత అప్రమత్తతో వ్యవహరించి, 40 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత యర్రాయపల్లి సంగాలప్పస్వామి గొల్లపల్లి పర్యటన దిగ్విజయంగా పూర్తి చేసి యర్రాయపల్లి గ్రామానికి చేరుకుంది. సుమారు 100 ఏళ్ల నాటి వివాదానికి గత నెల 11న సుప్రీంకోర్టు స్వస్తి పలికిన నేపథ్యంలో యర్రాయపల్లి కమతం వంశీయులు స్వామివారిని ఊరేగింపు గొల్లపల్లిలో నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో రాప్తాడు మండలం గంగలకుంట గ్రామస్తులు తీర్పు పైన రీ పిటిషన్ వేస్తామని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపును అడ్డుకుంటామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఇరు వర్గాల నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఇరు వర్గాల వారిని పోలీసులు బైండోవర్ చేసి ఊరేగింపు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. అనంతరం శుక్రవారం యర్రాయపల్లి గ్రామంలో వంద మంది పోలీసులు, ధర్మవరం డిఎస్పీ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో నలుగురు సిఐలు, ఆరుగురు ఎస్సైలు, 20 మంది ఏఎస్ఐలు, 20 మంది స్పెషల్ పార్టీ పోలీసులు, 20 మంది మహిళా పోలీసులతో బందోబస్తుతో శుక్రవారం ఎర్రాయపల్లి గ్రామంలో ఊరేగింపు ను నిర్వహించారు. బత్తలపల్లి తహసీల్దార్ స్వర్ణలత తో పాటు రెవెన్యూ సిబ్బంది అందరూ ఆ గ్రామంలోని ఉండిపోయారు. స్వామివారిని గ్రామంలో చివరి వరకు ఊరేగింపుగా తీసుకువచ్చి అనంతరం ఐచర్ వాహనంలో ఇచ్చి భారీ


యర్రాయపల్లి గ్రామంలో ఊరేగిస్తున్న సంఘాలప్ప స్వామి

బందోబస్తు నడుమ గొల్లపల్లికి తీసుకువెళ్లారు. గొల్లపల్లిలో కూడా దాదాపు ఉమ్మడి అనంతపురం జిల్లా పోలీస్ యంత్రాంగం 300 మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇరువర్గాల మధ్య నెలకొన్న సమస్యలు కారణంగా 40 ఏళ్లుగా సంగాలప్ప స్వామి పర్యటించలేదని స్వామి కాపులు తెలిపారు. ఇన్ని సంవత్సరాల తర్వాత స్వామి గ్రామానికి వెళుతుండడంతో గ్రామంలో ఉత్సాహం కేరింతలతో శుక్రవారం రాత్రి గొల్లపల్లిలో సంగాలప్పస్వామివారికి గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. కురుబ సాంప్రదాయ ప్రకారం ఉరుముల వాయిద్యాలు, కుల గురువులు గురుమల్లయ్యల ఆధ్యాత్మిక విన్యాసాల మధ్య ఊరేగింపు వైభవంగా సాగింది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎలాంటి వివాదాలు తావు లేకుండా గ్రామస్తులు భక్తి భావంతో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారిని శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం స్వామి వారు ఎర్రయ్య పల్లి గ్రామానికి చేరుకున్నారు. ఊరేగింపు ప్రశాంతంగా ముగియడం తో పోలీసులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ గ్రామస్తులతో సమావేశమై ఇలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ఇంతటి బందోబస్తు కల్పించిన ఉమ్మడి జిల్లా పోలీస్ యంత్రాంగానికి యర్రయపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పోలీసులు వెనుతిరిగి పోయారు. ఈ కార్యక్రమంలో సంగాలప్ప స్వామి కాపులు కమతం వంశీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గొల్లపల్లి పర్యటన అనంతరం ఎర్రాయపల్లికి సంగాలప్ప స్వామి. సంగాలప్పస్వామి ముందు భారీ సంఖ్యలో పోలీసు బందోబస్తు


స్వచ్ఛంధ్ర-స్వర్ణంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

**రోళ్ల, డిసెంబర్ 20 :**
స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం స్పెషల్ ఆఫీసర్ శివన్నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛంద్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ఈ నెల మూడవ శనివారం స్వచ్ఛంద్ర-స్వర్ణాంధ్రలో భాగంగా "పర్యావరణ రంగాలలో స్వయం ఉపాధి, వ్యవస్థాపక అవకాశాలు" పై దృష్టి. వ్యర్థాల నిర్వహణ (సేకరణ, రీసైక్లింగ్, అప్‌సైక్లింగ్)లో నైపుణ్య అభివృద్ధిని, పర్యావరణహిత ఉద్యోగాలను ప్రోత్సహించడంపై అవగాహన కల్పించారు. ఆవరణలో వున్న చెత్తను శుభ్రపరచి, మొక్కలను నాటి స్వచ్ఛంద్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వరావు, రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ వివిఎం పాండురంగప్ప, మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, మండల బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు ఎ పి ఓ ఓబుళప్ప, హౌసింగ్ ఎ ఇ కిషోర్,వర్కింగ్ ఇన్స్పెక్టర్ రుద్రప్ప,టెక్నికల్ అసిస్టెంట్ లు మారేగౌడ్, స్వాతి, నగేష్, ఉపాధి సిబ్బంది, గ్రామసచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

**మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి..**

**బత్తలపల్లి, డిసెంబర్ 20 :**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు బత్తలపల్లి మండలంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం బత్తలపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 10 గంటలకు బత్తలపల్లి కూడలిలో కేక్ కట్ చేస్తున్నట్లు తెలిపారు. కావున మండలంలోని వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీధర్

## స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు

**రోళ్ల, డిసెంబర్ 20 :**
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండలంలోని పాఠశాలల స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశము నిర్వహించారు. ఈ సమావేశాలకు సంబంధిత క్లస్టర్ లలోని పాఠశాలల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ పాఠశాలల్లోని అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు కేజీబీవీ, ఏపీ ఆర్ ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు డి రవికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో అజెండా అంశాలను సెషన్ల వారిగా సంక్షిప్తంగా వివరించారు. అలాగే మండల విద్యాధికారి ఎస్ ఎన్ శ్రీధర్ సమావేశాన్ని సందర్శించారు. ఇందులో ముఖ్యంగా లాంగ్ అబ్జెంట్స్ గురించి, మెగా పీటీమ్, జీ ఎఫ్ ఎల్ ఎన్ 75 డేస్ ప్రోగ్రామ్ గురించి మరియు ఎస్ఎస్సి 100 డేస్ ప్రోగ్రామ్ గురించి వివరించారు. 100 డేస్ ప్రోగ్రామ్‌లో ఉదయ 8 -9 స్టడీ అవర్స్ సాయంత్రం 4-5 వరకు స్టడీ హౌర్స్ ప్రతి రోజూ జరపాలన్నారు.


మాట్లాడుతున్న క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర

## విద్యా బోధన సక్రమంగా చేయండి

**రోళ్ల, డిసెంబర్ 20 :**
క్లస్టర్ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యా బోధన చేయాలని క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగు క్లస్టర్ సమావేశం. లో ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు వారి సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి స్థాయి తగ్గట్టుగా బోధన చేయాలని కోరారు. విద్యార్థులు ఏ. బి. సి. డి. గ్రూపులుగా విభజించి అందులో ఎవరు ఎవరు ఏ. ఏ. సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో వారిని గుర్తించి ప్రత్యేకంగా తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు


సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు

# సైకిల్‌పై అయోధ్య యాత్ర విజయవంతం

**భక్తికి నిదర్శనం జాంపుల శ్రీనివాసులు .. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం..**

**బత్తలపల్లి, డిసెంబర్ 20:**
మనోబలం, దైవచింతన తోడైతే ఎంతటి కష్టతరమైన లక్ష్యమైనా అధిగమించవచ్చని బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామానికి చెందిన యువకుడు జాంపూబత్తలపల్లి మండలం గంటాపురం గ్రామానికి చెందిన యువకుడు జాంపుల శ్రీనివాసులు నిరూపించాడు. తన గ్రామంలో నిర్మించిన శ్రీరాముని ఆలయం ప్రతిష్టాపన మహోత్సవము నిర్విఘ్నంగా జరగాలని కోరుకుంటూ ఆయన చేపట్టిన సుదీర్ఘ అయోధ్య సైకిల్ యాత్ర పూర్తి చేసుకుని స్వగ్రామునికి చేరుకున్నారు. శనివారం స్వగ్రామమైన గంటాపురానికి చేరుకున్న శ్రీనివాసులకు సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కుని తీర్చుకునేందుకు గత నెల 18న సైకిల్ పై ప్రయాణం ప్రారంభించామని, రోజుకు సుమారు 100 నుండి 120 కిలోమీటర్ల మేర సైకిల్ తొక్కుతూ ముందుకు సాగాలని, ఎండ వాన చెలికెళ్ళి అక్క చేయకుండా ఆధ్యాత్మిక నిబద్దతో ప్రయాణించి ఈనెల 12న అయోధ్యకు చేరుకున్నాను అన్నారు. అక్కడ అయోధ్యరాముడిని దర్శించుకుని, భక్తికి నిదర్శనంగా తాను ప్రయాణించిన సైకలను


అయోధ్య నుంచి తిరిగి వచ్చిన శ్రీనివాసులను సన్మానిస్తున్న సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు

దేవస్థానానికి అప్పగించినట్లు తెలిపారు. ఈ ప్రయాణంలో దారి పొడుగునా ప్రజలు చూపిన ఆదరణ మరువలేనిది, ఆ శ్రీరాముని కృపతో యాత్ర సాఫీగా సాగిందని నా జీవితంలో ఇది మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జాంపుల చంద్రమోహన్, షరాబ్ యోగానంద ఆచారి, సాకే గోపాల్, తిరుపాల్ నాయుడు, యర్ర గంగుల గోపాల్, బోయపాటి అంగడి నాయుడు, నెట్టెం వెంకటేష్, ప్రకాష్, జంపుల రామాంజనేయులు, బోయపాటి పెద్దన్న, ఆర్వేటి శివానంద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముస్తాబు వేడుకలు

**అమరాపురం డిసెంబర్ 20:**
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల పరిధిలోని అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల లో ఘనంగా ముస్తాబు వేడుకలు జరుపుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, ముఖ్య అతిథులు . ఎంఈఓ


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ సత్యనారాయణ,


ముస్తాబు పరికరాలు అందజేస్తున్న ఎంపీడీవో రామారావు

సత్యనారాయణ ,ఎంపీడీవో రామారావు, పాల్గొని విద్యార్థులకు అర్థం, దువ్వెన,నేయిల్ కట్టర్, పౌడర్ బెస్ట్ పిన్ వీటిని విద్యార్థినిలకు ఎంఈఓ ఎంపీడీవో చేతుల మీదుగా అందజేశారు. వీటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జయలక్ష్మి మహాలక్ష్మి, ఏఎన్ఎం శకుంతల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పంచాయతీల ఆర్థిక బలోపేతానికే సాంకేతిక శిక్షణ

**ఎంపీడీవో నరసింహనాయుడు ..**

**బత్తలపల్లి, డిసెంబర్ 20 :**
గ్రామపంచాయతీలు స్వయం సమృద్ధి సాధించి, అభివృద్ధి పథంలో నడవాలంటే సొంత ఆదాయ వనరులను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని బత్తలపల్లి ఎంపీడీవో నరసింహనాయుడు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సొంత ఆదాయ వనరుల పెంపునకు సాంకేతిక వ్యూహాలుపై ఒక్క రోజు మండలస్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణకు ఎంపీడీఓ నరసింహనాయుడు. డిప్యూటి ఎంపీడీఓ క్రిష్టప్ప, గ్రామ వార్డు


శిక్షణకు హాజరైన సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది


వివిధ అంశాలపై శిక్షణ ఇస్తున్న పంచాయతీ కార్యదర్శి భారతి, అధికారులు

సచివాలయాల శాఖ అధికారి రామ్మోహన్నాయుడు, ఏఓ మల్లిఖార్జున ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ఆదాయ వనరులను పంచాయతీ ఎలా సమకూర్చుకోవాలో వివరించారు. స్వమిత్ర సర్వేలో భాగంగా చేపట్టిన సర్వేలో హద్దులు చూపించి పన్నులు వసూలు చేయాలన్నారు తద్వారా వచ్చిన డబ్బులను గ్రామ అభివృద్ధికి వెచ్చించాలని సూచించారు. అనంతరం టీఓటీలు వివిధ అంశాలపైన శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణాతరగతుల్లో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు , డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వే ఆసిస్టెంట్లు తదితరులు హాజరయ్యారు.


గ్రామాల్లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**పోలియో నిర్మూలనపై విద్యార్థులతో ర్యాలీ**

**అగళి, డిసెంబర్ 20 :**
పోలియో నిర్మూలన లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పల్స్ పోలియో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి,దీనికి ప్రజల సహకారం అవసరం.ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో రహిత భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా ఈనెల 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శివానంద ఆదేశాల మేరకు శనివారం పల్స్‌పోలియోకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ జయమ్మ,మాట్లాడుతూ, జిల్లాలోని 0-5 ఏళ్ల వయస్సు గల చిన్నారులకు రెండు పోలియో చుక్కల మందు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. 20.12.205 రోజు ఉదయం ఇనగలూరు పురవీధుల గుండా పోలి చుక్కల గురించి స్కూల్ పిల్లల ఆధర్వంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏఎన్ఎం శోభారాణి మాట్లాడుతూ ఇనగలూరు సబ్ సెంటర్ నందు, మూడు కేంద్రాలుగా విభజించి ఒకటి ఇనగలూరు. రెండు డొక్కలపల్లి .మూడు తొన సనపల్లి,పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తప్పనిసరి: పిల్లల బంగారు భవిష్యత్తు కోసం పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులను కోరుతున్నామన్నారు. పోలియో నిర్మూలన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్స్ పోలియో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి, దీనికి ప్రజల సహకారం అవసరం. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తల సమన్వయం తో ఈబృహత్తర కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.ఈనెల 21న పోలియో కేంద్రాలకు రాలేని చిన్నారుల కోసం 22, 23 తేదీల్లో వైద్య సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి చుక్కలు వేస్తారని, తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.కార్యక్రమంలో స్కూల్ టీచర్స్,సబ్ సెంటర్ ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు,అంగన్వాడీ టీచర్లు పార్వతమ్మ, పద్మ,సుశీల,ఆశవర్కర్లు లక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నామాల శంకర్ తదితరులు

## ఆర్డీటి ఆసుపత్రి వద్ద అన్నదానం

**ప్రతి సోమవారం అన్నదానానికి శ్రీకారం**
**జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నామాల శంకర్ ..**

**బత్తలపల్లి, డిసెంబర్ 20 :**
బత్తలపల్లిలోని ఆర్డీటి ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులు, వారి సహాయకుల ఆకలి తీర్చేందుకు శ్రీ సత్య సాయి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ముందుకు వచ్చింది. శనివారం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నామాల శంకర్ మనుమరాలు ఖ్యాతి శ్రీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి ప్రతి సోమవారం ఆర్డీటి ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎక్కడి నుంచో సుదూర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వచ్చే రోగులకు, వారి అటెండర్లకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో రోగులు వారి బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని భోజనం చేశారు. నిర్వహణ సేవ దృక్పథాన్ని పలువురు కొనియాడారు.అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య. సహాయ కార్యదర్శి వెంకటరమణ, దర్మవరం పట్టణ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు రవి, తిరుపాలు, కొండయ్య, నరసింహులు, లక్కీ పాల్గొన్నారు.


జ్ఞాపికను అందుకుంటున్న ప్రధానోపాధ్యాయులు ఎల్. రాఘవేంద్ర

## రాష్ట్ర స్థాయి విజ్ఞాన ప్రదర్శనకు ఎంపికైన ఇరిగేపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

**అభినందనలు తెలిపిన ఎంఈవోలు ప్రధానోపాధ్యాయులు.**

**అగళి, డిసెంబర్ 20 :**
అగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గల ఆర్డిటి ఆడిటోరియంలో ఈనెల 17న బుధవారం మండలస్థాయి విజ్ఞాన ప్రదర్శన మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విషయం తెలిసిందే.ఈ విజ్ఞాన ప్రదర్శనలో మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని. ఏపీ మోడల్ స్కూల్, ఇనగలూరు,పి.బ్యాడిగెర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ముగ్గురు జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శనకు ఎంపికైనారు.బుక్కపట్నం లో శనివారం జిల్లా స్థాయి పోటీల్లో జిల్లా నలుమూలలలో ఉన్న అన్ని మండలాల నుండి వెళ్ళి పాల్గొన్న దాదాపు 254 ప్రాజెక్టులలో అగళి మండలం ఇరిగేపల్లి జెడ్ పి హెచ్ ఎస్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు నవ్య,దీపు, మంజుశ్రీ,ఆరోగ్యం పరిశుభ్రత అనే కాన్సెప్ట్ తో విజ్ఞానాన్ని ప్రదర్శించి మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి విజ్ఞాన ప్రదర్శనకు ఎంపికైనారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు,వారిని ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయులు ఎల్ రాఘవేంద్రకు,గైడ్ చేసిన ఉపాధ్యాయురాలు చంద్రకళాదేవికి, ఎం ఇ ఓ -1 కృష్ణమూర్తి రాజు, ఎంఈఓ - 2 చంద్రశేఖర్ నాయుడు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు.


ఎంపికైన విద్యార్థినులతో ప్రధానోపాధ్యాయులు ఎల్ రాఘవేంద్ర



దీక్షల్లో పాల్గొన్న దివ్యాంగుల సాధికారత ఫోరం నేతలు

# 11వ రోజుకు చేరిన ఆదోని జిల్లా సాధన జేఏసీ రిలే నిరాహార దీక్షలు

### మద్దతు తెలిపిన దివ్యాంగుల సాధికారత ఫోరం నేతలు

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 20:**
ఆదోని జిల్లా సాధన నిరాహార దీక్షలు ఎమ్మిగనూరు పట్టణంలో 11వ రోజుకు చేరుకున్నాయి. ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షలకు దివ్యాంగుల సాధికారత ఫోరం నాయకులు మద్దతు తెలిపి దీక్షలో పాల్గొన్నారు. దీక్షలను ఉద్దేశించి డిఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ కర్నూలు పశ్చిమ ప్రాంతమైన ఆదోని జిల్లాగా చేయాలని ఆదోని జిల్లా చేస్తే వలసల భారం తగ్గుతుంది అని మన పశ్చిమ ప్రాంతంలో దేశంలో ఎక్కడా లేనటువంటి నిరక్షరాస్యత మన ప్రాంతంలోనే కొట్టుమిట్టాడుతూ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అయిందంటే మన ప్రాంతానికి పరిశ్రమలు రావడం జరుగుతుందని నిరుద్యోగులకు ఉద్యోగాలు అవకాశం ఉంటుందన్నారు. ఆదోని ప్రాంతం నుండి కర్నూలు ప్రాంతానికి వెళ్లాలంటే 150 కిలోమీటర్లు ప్రయాణం చేయాలన్నారు. ఎన్ని కిలోమీటర్లు ఉండటం వలన ప్రజలకు పశ్చిమ ప్రాంతంలో ఏవైనా ప్రమాదాలు జరిగిందంటే కర్నూల్ నగరానికి తీసుకు వెళ్లేసరికి మార్గం మధ్యలోనే ప్రాణాలు కోల్పోతామన్నారు. అదే ఆదోని జిల్లా అయితే అన్నిరంగాలోల అభివృద్ధి చెందుతుందన్నారు. మన ప్రాంతంలో పనులు లేక ప్రజలు వలసల పోతున్నారని, పిల్లను ఎక్కడ వదిలే వెళ్లాలో అర్థం కాక వారి చంటి పిల్లలతో సహా వలస పోతున్నారని అన్నారు. ఇలా పిల్లల్ని తీసుకుని వెళ్లడం వలన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. ప్రత్యేక జిల్లా ఏర్పాటయితే ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి పదంలో నడుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు . ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఆదోని జిల్లా చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ నాయకులు వెంకటేశ్వర్లు రామకృష్ణ ఎర్రి స్వామి చిన్నప్ప రామదాసు రంజాను విజయ్ నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.




ఆదోని జిల్లా కోసం రాజీనామా ఇస్తున్న కౌన్సిలర్ రఘునాథ్

# ఆదోని జిల్లా కోసం కౌన్సిలర్ రాజీనామా

**ఆదోని నవంబర్ 20:**
ఆదోని ని జిల్లా చేయక నిర్లక్ష్యం చేస్తున్న కూటమి కూటమి ప్రభుత్వ విధానానికి నిరసనగా ఆదోనికి చెందిన ఐదో వార్డ్ కౌన్సిలర్ రఘునాథరెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లెక్కను మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరికి అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో చరిత్రత్మకమైనటువంటి ఆదోని పట్టణ ప్రాంతమైనటువంటి ఆదోనిని ఎప్పుడో జిల్లా చేయవలసి ఉందని ఇప్పటికి ప్రజలు కోరుతున్న చేయకపోవడం దారుణమని అన్నారు. అంతేకాకుండా 1865 లోనే ఆదోని మున్సిపాలిటీగా ఆనాడు ఉన్న ఆంగ్లేయులు ప్రభుత్వమే చేసిందని ఇప్పటివరకు జిల్లా చేయకపోవడం నాయకుల నిర్లక్ష్యమని అన్నారు. కాబట్టి తన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు రఘునాథ్ రెడ్డి ప్రకటించారు.



నాయకులను ఆశీర్వదిస్తున్న పీఠాధిపతులు. పూల ఛాదర్ సమర్పిస్తున్న దృశ్యం

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఖాదర్ లింగ సాహెబ్ 406వ జయంతి వేడుకలు

**కౌతాళం , డిసెంబర్ 20:**
మండలం కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి తనయులు యువనేత వై. ధరణిరెడ్డి కౌతాళం మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు దేశాయ్ ప్రహల్లాద ఆచారి దర్గాను దర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసుకొని మొక్కలు తీర్చుకున్నారు. దర్గా పీఠాధిపతులు వారితో ప్రత్యేక పూజలు చేయించి శాలువాలతో సత్కరించి శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సర్పంచ్ పాల్, దినకర్ మాజీ సర్పంచ్ అవతారం, బదిహాల్ మాబ్ సబ్, సమద్, చక్కెర తిక్కయ్య. గురురాజు గౌడ్ , పూజారి లింగన్న, వడ్డే ఉస్సేని ,వడ్డీ అంజి, నెంబర్ వార్డ్ ,రామలింగ ఎన్టీఆర్ నగర్ భాష, సోషల్ మీడియా లింగన్న శ్రీరామ్, మరి స్వామి, అశోక్ , నరసింహా, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న నాయకులు

# పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన ర్యాలీ

**పెద్దకడబూరు, డిసెంబర్ 20 :**
పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారిణి ఫిరదౌస్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి గ్రామ పురవీధుల గుండా రెండే రెండు పోలియో చుక్కలు చిన్నారులకు వేయించి పోలియో మహమ్మారి తరిమి కొట్టాలని ర్యాలీలో నినదించారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి 0 - 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి



బస్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహిస్తున్న దృశ్యం



పల్స్ పోలియో కార్యక్రమంపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అవిటితనాన్ని దరికి రాకుండా తరిమి కొట్టాలని వైద్యాధికారిణి ఫిరదౌస్ పిలుపునిచ్చారు. నేడు అనగా ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న 8325 మంది 0 - 5 సంవత్సరాలలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఇందుకోసం 32 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఒక మొబైల్ టీం పని చేస్తుందని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది, ఆశావర్కర్లు పని చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ ఆదినారాయణ, సూపర్ వైజర్ కిషోర్, పీహెచ్ఎన్ సుశీల, ఏఎన్ఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాం

**పెద్దకడబూరు, డిసెంబర్ 20 :**
బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దామని ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి స్పష్టం చేశారు. శనివారం పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తల సెక్టార్ - 1 సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు



బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం



బాల్య వివాహాల అనర్థాలపై వివరిస్తున్న దృశ్యం

నేరమని తెలిపారు. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలని సూచించారు. గ్రామాల్లో మరియు సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. బాలల విద్య మరియు భద్రత కోసం గళాన్ని వినిపించాలని, బాల్య వివాహ రహిత గ్రామాల సాకారానికి మద్ధతు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

### సీఐటీయు ఆధ్వర్యంలో ధర్నా ..

**పెద్దకడబూరు, డిసెంబర్ 20 :**
మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిక్కన్న డిమాండ్ చేశారు. శనివారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిక్కన్న మాట్లాడుతూ మహాత్మాగాంధీ పేరుతో ఉన్న పథకాన్ని రద్దు చేసి వికసిత్ భారత్ జి రామ్ జి పేరు పెట్టడం సిగ్గుచేటుగా ఉందని విమర్శించారు. తక్షణమే జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని, దీని వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించి పేద ప్రజలను ఆదుకోవాలన్నారు.
అలాగే కేంద్ర బడ్జెట్లో ఉపాధి పథకానికి రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని, అదేవిధంగా రాష్ట్రాలపై వేసిన భారాన్ని తగ్గించి మొత్తం నిధులు కేంద్రమే భరించాలని డిమాండ్ చేశారు.మహాత్మాగాంధీ జాతీయ



జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఉపాధి హామీ పథకం పేరునే కొనసాగించాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జూనియర్ సహాయకులు శ్రీనివాసులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి హనుమంతు, కేవీపీఎస్ మండల కార్యదర్శి దేవదాసు, సీఐటీయు మండల కార్యదర్శి ఉప్పర ఈరన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఉద్యమం విస్తరిస్తున్నా పట్టించుకోని నేతలు

### మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ ..

**ఆదోని, నవంబర్ 20:**
ఉద్యమం విస్తరిస్తున్నా నేతలు పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ ఆరోపించారు. ఆదోని జిల్లా కోసం 9వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో జనసేన పార్టీ నాయకులకు , పెద్దహుత్తూర్ ఎమ్మార్పీఎస్ నాయకులకు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, దేవి శెట్టి ప్రకాష్. హుస్సేనప్ప యాదవ్ సంఘీభావం ప్రకటించారు. జిల్లా ఉద్యమం స్టికర్ ఆవిష్కరించారు. ఆటోలకు బస్సులకు లారీలకు కార్లకు అతికించాలని పిలుపునిచ్చారు. శిబిరంలో మాజీ ఎమ్మెల్యే వై ప్రకాష్ జైన్ మాట్లాడుతూ. జిల్లా సాధించే వరకు ఈ ఉద్యమం ఈ శిబిరాలు కొనసాగుతాయని అన్నారు. జిల్లా ఉద్యమం విస్తరిస్తుండగా ప్రభుత్వం గాఢ నిద్రలో ఉందని.



ఆలూరులో శిబిరం వద్ద మద్దతు తెలుపుతున్న దృశ్యం



స్టిక్కర్స్ అంటిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ జైన్

పశ్చిమ ప్రాంత ప్రజల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకుని వెంటనే ఆదోని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతం ఆలూరు ప్రాంతం వేదావతి నీరు ఎక్కడుంది ఎల్ఎల్సీ నీరు సరిగా అందకపోవడం రైతులు ఎంతో కష్టపడుతున్నారు. ఎడారిగా మారిన భూములు. ఆ భూముల్లో పని లేక ఇక్కడ ఉన్న ఇక్కడ ఉన్న రైతులు వలసకు వెళుతున్నారు ,అలాగే మన కర్నూలు జిల్లా లో ఉన్న ఈ పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాల్సిందే అని అన్నారు, విద్యతో పాటు ఉపాధి కాలేజీలు హాస్పిటల్స్ రావాలంటే ఆదోని జిల్లా కావాల్సిందే అన్నారు అలాగే దేవిశెట్టి ప్రకాష్ మాట్లాడుతూ. మన ప్రాంత ప్రజలు అభిప్రాయాల్ని ప్రభుత్వం పరిగణంలోకి తీసుకోవాలని లేకపోతే జిల్లా ఉద్యమం ముందు ముందు ఉధృతం అవుతుందని చెప్పారు.ఈ దీక్షా శిబిరం దగ్గర పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. జిల్లా నినాదంతో వదీక్షా శిబిరం మారుమోగింది.



పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న గొల్ల ఈరన్న

# అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

**పెద్దకడబూరు, డిసెంబర్ 20 :**
నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన గొల్ల ఈరన్న (40) అనే రైతు అప్పుల బాధ తాళలేక పెద్దకడబూరు మండలం హనుమాపురం గ్రామ శివారుల్లోని కొండలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు. మృతునికి గత 13 సంవత్సరాల క్రితం గొల్ల నరసమ్మతో వివాహమైనదని, అయితే పిల్లలు పుట్టలేదని, అలాగే గత కొన్ని సంవత్సరాలు నుండి ఇతర రైతుల పొలాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేయడం వల్ల సుమారు మూడు లక్షల వరకు అప్పు అయిందని పేర్కొన్నారు. ఈ విషయంపై బాధపడుతూ ఎమ్మిగనూరు వెళ్తానని చెప్పి వెళ్లి ఇంటికి రాకుండా హనుమాపురం గ్రామ పొలిమేరలోని కొండల వద్ద పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా కుటుంబ సభ్యులు అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం కర్నూలుకు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. భార్య గొల్ల నరసమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



కొత్త పైపులైన్ పనులను పరిశీలిస్తున్న గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్

# తాగునీటి సమస్య పరిష్కారానికి పైపులైన్ పనులు

### గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్..

**పెద్దకడబూరు, డిసెంబర్ 20 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని శ్రీరామ నగర్, ఎస్సీ కాలనీల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో 15వ ఆర్థిక సంఘం నిధులతో కొత్త పైపులైన్ పనులకు శ్రీకారం చుట్టినట్లు గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. శనివారం గ్రామంలో జరుగుతున్న కొత్త పైపులైన్ పనులను సర్పంచ్ చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అన్ని కాలనీలకు మంచినీటి వసతి కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తామన్నారు. ఇందులో భాగంగానే శ్రీరామ నగర్, ఎస్సీ కాలనీలకు కొత్త పైపులైన్ పనులను చేపట్టామన్నారు. అలాగే గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనయే లక్ష్యంగా గ్రామ పంచాయతీ పని చేస్తుందని తెలిపారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.

# సమస్యలు పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

### సీపీఐ మండల కార్యదర్శి వీరేష్..

**పెద్దకడబూరు, డిసెంబర్ 20:**
ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పెద్దకడబూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయితేజ నిర్లక్ష్యం చేస్తున్నారని సీపీఐ మండల కార్యదర్శి వీరేష్ ఆరోపించారు. శనివారం పెద్దకడబూరులోని సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామంలోని డ్రైనేజీలు పూడికతో నిండిపోయాయన్నారు. వీధి దీపాలు, చేతి పంపులు సరిగా పని



చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. గ్రామంలో ఇన్ని సమస్యలు ఉన్నా పట్టించుకోకుండా సీటుకే పరిమితమయ్యారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారించలేని పంచాయతీ కార్యదర్శిని తొలగించి వేరే పంచాయతీ కార్యదర్శిని నియమించాలని లేనిపక్షంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# జిల్లా పోలీసులకు ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి ఎబిసిడి అవార్డు

**ఆదోని, నవంబర్ 20:**
రాష్ట్ర వ్యాప్తంగా కీలక కేసుల దర్యాప్తుల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచడాన్ని గుర్తించి ప్రతిష్టాత్మకంగా ప్రతి 3నెలలకు ఒకసారి ప్రకటించే “అవార్డ్ ఫర్ బెస్ట్ ఇన్ క్రైమ్ డిటెక్షన్ ( అవార్డ్ మొదటి క్వార్టర్ (జనవరి -మార్చి )2025 గాను ఉలిందకొండ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎటిఎం దొంగతనం కేసును చేధించినందుకు కర్నూలు జిల్లా పోలీసు విభాగం ఎంపిక అయింది. డి.జి.పి ప్రధాన పోలీస్ కార్యాలయం మంగళగిరిలో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా కర్నూలు పోలీసులు ఎబిసిడి అవార్డు స్వీకరించారు. జిల్లాలో జరిగిన ఎటిఎం దొంగతనం కేసును చేధించి చురుగ్గా వ్యవహారించిన పోలీసు అధికారులను అభినందించారు. అవార్డులు పొందిన వారిలో కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఐపియస్ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబునాయుడు, ఉలిందకొండ ఎస్సై ధనుంజయ, ఓర్వకల్లు ఎస్సై సునీల్ మరియు సిబ్బందిని అభినందించారు.

ఈ సందర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాకు ఈ ప్రతిష్టాత్మక అవార్డ్ దక్కేందుకు సదరు కేసును చేదించడంలో కృషి చేసిన అధికారులను సిబ్బందిని కర్నూలు రేంజ్ డిఐజి, కర్నూలు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకొని, జిల్లా వ్యాప్తంగా నమోదైన మరిన్ని కేసులను సమర్థవంతంగా చేదించేందుకు మరింత కృషి చేయాలని, జిల్లాకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలనిఆకాంక్షించారు.



ఏ బి సి డి అవార్డును అందుకుంటున్న కర్నూలు పోలీసులు



మంత్రి నారా లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ

## మంత్రి నారా లోకేష్‌ని కలిసిన మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ

**బద్వేల్, డిసెంబర్ 20:**

మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్‌ని బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి విజయమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బద్వేల్ రాజకీయ పరిణామాలు, నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించాము. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి తమ పూర్తి సహకారం ఉంటుందని లోకేష్ భరోసా ఇచ్చారు. డిసెంబర్ 25వ తేదీన జరగబోయే దివంగత నేత బిజివేముల వీరారెడ్డి 25వ వర్ధంతి కార్యక్రమానికి మంత్రిని సాదరంగా ఆహ్వానించారు. అమ్మగారి అనుభవం, మంత్రివర్యుల మార్గదర్శకత్వంలో బద్వేల్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం అని యువనేత రీతీష్‌రెడ్డి అన్నారు.

## చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు పట్ల హర్షం

### మండల సీనియర్ నాయకులు బోవిల్ల నందగోపాల్ రెడ్డి

**అట్లూరు, డిసెంబర్ 20:**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మక బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డుకు ఎంపిక కావడం ప్రతి తెలుగువాడు గర్వించదగ్గ విషయమని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోవిల్ల .నందగోపాల్ రెడ్డి అన్నారు. ఎకనామిక్ టైమ్స్ ద్వారా ఈ అవార్డు రావడం చాలా గొప్ప విషయమని ఇందుకు నా తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. వందల కంపెనీలను రాష్ట్రానికి రప్పించడంలో చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని బోవిల్ల. నందగోపాల్ రెడ్డి అన్నారు.

# ఉపాధి పథకాన్ని నాశనం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్..

**బద్వేల్, డిసెంబర్ 20:**

కేంద్రంలో ఎన్డీఏ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలలో హామీలను మరిచి బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా చట్టాలను తీసుకొచ్చుకుంటూ ఉపాధి కార్మికుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం చేస్తున్నారు అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ అన్నారు. శనివారం ఉదయం బద్వేలు ఎంపీడీవో ఇంచార్జి అధికారికి సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ మాట్లాడుతూ ఇది కేవలం రాజకీయ స్వార్థం కోసమే రాజకీయ ఉనికి కాపాడుకోవడానికి గతంలో 2005లో వచ్చినటువంటి చట్టాన్ని 2025 ల చట్టాన్ని రద్దుచేసి కొత్తగా చట్టం తీసుకురావడానికి గతానికి ఇప్పటికీ తేడా ఏంటి అని వారు హెచ్చరించారు. ఏ ప్రభుత్వం ఉన్నా పేద ప్రజలకు కార్మికులకు అందరికీ మంచే జరగాలి అనుకోవాలి తప్ప గతం వచ్చిన ప్రభుత్వం మేలు చేసింది ఆ మేలు మేము తెచ్చామని మేము కొత్త



వినతిపత్రం అందిస్తున్నవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్

చట్టాన్ని ప్రజలకు తెలియాలని ఇట్ట రాజకీయ ప్రయోజనం కోసం పాకులాడుతున్న తప్ప బిజెపి ప్రభుత్వం పేద ప్రజలకు మేలు చేసే పరిస్థితుల్లో లేదని చెప్పి తెలియజేశారు .ఇదేవిధంగా కొనసాగితే రాబోయే రోజుల్లో తీవ్రమైన పోరాటం కార్మికులతో చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యాదయ్య. మల్లేశ్వరయ్య. చిన్నయ్య. రామదాసు. ఓబులమ్మ. నరసమ్మ పాల్గొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న మండల అధికారులు

## సొంత ఆదాయ వనరులపై సమీక్ష

### - ఎంపీడీవో సుబ్బారెడ్డి

**దువ్వూరు, డిసెంబర్ 20 :**

స్థానిక ఎంపీడీవో సభ భవనంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సర్వేలు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,లతో స్వామిత్వపై ఎంపిడిఓ సుబ్బారెడ్డి శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని నివాస ప్రాంతాల ఆస్తుల సర్వే మరియు మ్యాపింగ్ కోసం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం పథకం అని తెలిపారు. ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యాలు ఆస్తుల యాజమాన్య హక్కుల రికార్డులను సృష్టించడం, ఆస్తి వివాదాలను తగ్గించడం, డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి ఖచ్చితమైన జి ఎల్ ఎస్ మ్యాప్ లను ఉపయోగించుకోవడానికి వీలు కల్పించి ఆర్థిక స్థిరత్వం తీసుకురావడం దీని ద్వారా పాపర్టీ కార్డు జారీ చేయబడతాయని తెలిపారు. గ్రామాలలో ఇంటి కొలతలు కొలిచి వారికి పట్టా కాగితం ఇవ్వడం వలన ఆ ఇంటి యజమాని బ్యాంకులలో లోను కూడా తీసుకునే సౌకర్యం కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు హరికృష్ణ యాదవ్, వెంకటరమణారెడ్డి , ఆర్డబ్ల్యూఎస్ ఏయి శివకుమార్, సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో వాయిద్య కళాకారులకు ప్రతిభా పురస్కారం

**ఆదోని, డిసెంబర్ 20:**

కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో సునయన ఆడిటోరియంలో శనివారం వివిధ వాయిద్య కళాకారులకు కలెక్టర్ డాక్టర్ సిరి ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి కాగా విశిష్టత కలెక్టర్ శ్రీమతి వెంకటనారాయణమ్మ జిల్లా రెవెన్యూ అధికారి, కోశాధికారి గౌరవ అతిథి సి ఎల్ సుధాకర్ , జిల్లా విద్యాశాఖ అధికారి జే ఎస్ ఆర్ కె శర్మ, తెలుగు కళా సమితి పూర్వక కార్యదర్శి కార్యదర్శి నివేదిక ఎలవర్తి రమణయ్య పాల్గొన్నారు. హార్మోనియం, కీబోర్డు, తబలా, మృదంగం, వీణ, వేణువు, నాదస్వరం , వయోలిన్, ప్లానెట్, బుల్బుల్ తార, డోలు, సన్నాయి మొదలైన వాయిద్యాలలో నిపుణులై ఎన్నో సంవత్సరాలు నాటకాలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలకు సేవలందించిన గొప్ప కళాకారులను గుర్తించి వారికి శాలువా మెమెంటో సర్టిఫికెట్లను అందజేశారు. ఘంటసాల నూట మూడవ జయంతిని పురస్కరించుకుని జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 100 మందికి పైగా వివిధ వాయిద్య కళాకారులు పాల్గొన్నారు.

అందులో హార్మోనిస్టుగా సాహిత్య పరంగా సామాజికపరంగా రంగస్థలం వరంగా అనేక కోణాల్లో సమాజానికి సేవలు అందించిన ఆదోని లలిత కళా సేవా సంస్థ అధ్యక్షులు ,కవి, జర్నలిస్టు, అధ్యాపకులు, అడ్వకేట్ డాక్టర్ జి నల్లారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లా రెడ్డి మాట్లాడుతూ కళాకారులను సత్కరించడం చాలా అభినందనీయమన్నారు. ఇలాంటి సత్కారాల ద్వారా సంగీత కళాకారుల రంగస్థలంలో ఇంకా ఉత్సాహంగా సేవలు అందిస్తారన్నారు. కళాకారులకు పింఛన్ సౌకర్యం కలిగించాలని, ఐడెంటి కార్డులు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని,



కళాకారులను సన్మానిస్తున్న దృశ్యం

గృహాలు నిర్మించాలని, ప్రతి నాటకానికి కనీసం 50,000 చొప్పున ఆర్థిక సహకారాన్ని అందించాలని అప్పుడే కళాకారులలో నిజమైన ఆనందం కలుగుతుందన్నారు. అప్పుడే సమాజానికి ఇంకా ఎంతగానో సేవ చేస్తారని సమ సమాజ నిర్మాణానికి సామాజిక స్పృహకు నైతిక విలువ పెంపొందించడానికి ఎంతగానో కృషి చేస్తారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కళాకారులకు తమ వంతు సహకారం అందించాలని తెలియజేశారు. ఈ ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి , మొలగవల్లి రవికుమార్ కడిమెట్ల రంగన్న, అడవి రాముడు, తిక్కయ్య, రామ గోవిందు, పాండురంగయ్య, మారన్న, కాశప్ప, చిన్నస్వామి, ఉరుకుందప్ప, రాముడు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్ ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ఏఎస్ఐ వెంకటసుబ్బయ్య

## దువ్వూరు పోలీస్ స్టేషన్, తహసీల్దార్ ఆఫీస్‌లో ఘనంగా 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమం

**దువ్వూరు, డిసెంబర్ 20:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా, ఈరోజు దువ్వూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో, మరియు తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఎస్.ఐ ధనుంజయుడు,తాసిల్దార్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నేతృత్వంలో పోలీస్, రెవిన్యూ సిబ్బంది అందరూ కలిసి వారి కార్యాలయాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు . ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రత అనేది కేవలం ఒక్క రోజుతో ముగిసేది కాదని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు ఆఫీస్ పరిసరాల్లోని పిచ్చిమొక్కలను తొలగించి, చెత్తను శుభ్రం చేసి, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఏయస్ ఐ వెంకటసుబ్బయ్య, కానిస్టేబుళ్లు, హెూమ్ గార్డులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్ వీఆర్వోలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదల కడుపు నింపేందుకు నిరంతర ప్రయత్నం

**పెదకూరపాడు,డిసెంబర్ 20 :**

నిరుపేదల కడుపు నింపుటకు నిరంతరం ప్రయత్నం చేస్తామని,ఆహారాన్ని వ ృథా చేయకుండా అన్నార్తులను ఆదుకోవాలని,జన చైతన్య సమితి(జె సి ఎస్) స్వఛ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. పల్నాడు జిల్లా నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడుకు చెందిన బోరుగడ్డ కళ్యాణి ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో భోజనం మిగిలినట్లు పమిడిపల్లి శ్రీనివాసరావు జన చైతన్య సమితి స్వఛ్ఛంద సంస్థ టీమ్ కు తెలిపారు. మిగిలిన భోజనాన్ని సేకరించి పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లురు శాంతి కాలనీలో శనివారం జె సి ఎస్ స్వఛ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ఆహారం వృధా చేయవద్దని మిగిలి ఉంటే సమాచారం ఇవ్వండని అన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ సంస్థ ప్రతినిధులు బెజ్జం నాగేశ్వరరావు,దాసరి విజయ్ బెన్నిబాబు,కాలనీ పెద్దలు కిన్నెర అంజయ్య, గంధం వీర్లంక తదితరులు పాల్గొన్నారు





# ఉదయగిరి రూపు రేఖలు మారుస్తా

### అభివృద్ధి చేసి చూపిస్తా..
### అభివృద్ధికి అడ్డువస్తే..
### తొక్కుకుంటూ ముందుకు వెళ్తాం..
### 300 కోట్ల రూపాయలతో అభివృద్ధి ..
### దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాం..
### ప్రజలకు దగ్గరయ్యాం..
### విద్య,ఆరోగ్యం వైపు ప్రత్యేక దృష్టి ..
### పనిగట్టుకొని పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నారు.. ప్రతిఘటిస్తా..
### 25 సంవత్సరాలు ఇక్కడే ఉంటా
### ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి..
### ఎమ్మెల్యే కాకర్ల సురేష్...

**ఉదయగిరి, డిసెంబర్ 20:**

మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం రూపురేఖలు మార్చేందుకు వెల్లలు దాటి వచ్చానని, అభివృద్ధి చేసి చూపించి ఎంతోమంది జీవితాలను మారుస్తానని, అభివృద్ధికి అడ్డు వచ్చిన వారి. తొక్కుకుంటూ ముందుకు వెళ్తానని, ఇప్పటికే 300 కోట్ల రూపాయలతో ఉదయగిరిని అభివృద్ధి చేశానని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం నాడు నెల్లూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం అధికారం చేపట్టిన 18 నెలల కాలంలో సుమారు 300 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే పూర్తి చేసినట్లు తెలిపారు. మరి కొన్ని కార్యక్రమాలు చేయవలసి ఉందన్నారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణానికి 150 కోట్లు వెచ్చించి రహదారి పనులు,అనుసంధానం బ్రిడ్జిలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలో అవసరమైన చోట్ల రోడ్లు, రహదారి అనుసంధానం రోడ్లు, బ్రిడ్జిలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మారుమూల గ్రామాలకు సైతం రహదారిని ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2024- 25 సంవత్సరానికి 510 పనులకు 29 కోట్ల 69 లక్షల రూపాయలతో 2025- 26 సంవత్సరానికి 186 పనులకు 15 కోట్ల 94 లక్షల రూపాయలతో మొత్తం 45 కోట్ల తో ఎనిమిది మండలాలలోని 143 పంచాయతీలలో అంతర్గత సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.

అంతేకాకుండా ఆరోగ్య రంగం వైపు ప్రత్యేక దృష్టి సాధించి ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి 5.50 కోట్లు నిధులు రాబట్టడం జరిగిందన్నారు. వింజమూరు సిహెచ్ సీ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. పెద్దిరెడ్డిపల్లి, కొండాపురం పంచాయతీలకు విలేజ్ హెల్త్ క్లినిక్ ల కోసం 72 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మౌలిక వసతుల కోసం వింజమూరులో ఒక కోటి 75 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం, నుడా నిధుల ద్వారా జరుగుతుందన్నారు. అదేవిధంగా వింజమూరు మండల కేంద్రంలో అన్న క్యాంటీన్, ఏడు పంచాయతీలలో పంచాయతీ భవనాలు, నియోజకవర్గ వ్యాప్తంగా 21 సెల్ టవర్స్, మూడు సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసుకో బోతున్నాము అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి త్రీఫేస్ సప్లై 24 గంటలు అందించేదానికి విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం నూతనంగా 1557 విద్యుత్ కనెక్షన్లకు గాను 248 ట్రాన్స్ఫార్మర్లను ఉచితంగా అమర్చడం జరిగిందన్నారు. దీనికి సుమారు 10 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. విద్యారంగం అభివృద్ధి కోసం మంత్రి నారా లోకేష్ సహకారంతో 20 ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం మూడు కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేసి మౌలిక వసతులను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా గండిపాలెం పాఠశాలకు ఒక కోటి 75 లక్షలు, ఉదయగిరి డిగ్రీ కళాశాలకు ఐదు కోట్ల రూపాయలు, వసతి గృహాలకు 80 లక్షలు, సీతారాంపురం దుత్తలూరు కలిగిరి కొండాపురం మండలాలలో కస్తూర్బా విద్యాలయాల భవనాలకు ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉదయగిరిలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నానని కలిగిరి మండలంలో 250 ఎకరాల విస్తీర్ణంలో ఎం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చింతల దేవి కామదేను బ్రీడింగ్ సెంటర్ అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. 60 గ్రామాల్లో త్రాగునీటి కోసం ఐదు కోట్లు వ్యయంతో ఆర్ ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇవి కాకుండా 67 కోట్ల రూపాయలతో సోమశిల ఉత్తర కాలువ పనులు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలోని చెరువులకు ఏడు కోట్ల 50 లక్షల రూపాయలతో పనులు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రిజర్వాయర్ మరియు చెరువుల కాలువల అభివృద్ధిని వేగవంతంగా చేసి రైతులకు సాగునీరు అందించామన్నారు. ఇవి కాకుండా ఆలయాల అభివృద్ధి కోసం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో 10 కోట్ల రూపాయలతో ప్రతిపాదనల సిద్ధం చేసుకుని 8.5 కోట్ల రూపాయలను మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. శ్రీ వెంగమాంబ తల్లి ఉదయగిరి కోట ఘటక సిద్దేశ్వరాన్ని అనుసంధానం చేస్తూ పర్యాటక రంగాన్ని



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్


అభివృద్ధి చేసుకునేందుకు శ్రమిస్తున్నానన్నారు.

ప్రతినిత్యం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి అజెండాతో ముందుకు వెళ్తుంటే నాపై కొంతమంది కుట్ర పూని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, వారికి దీటుగా సమాధానం చెప్తానన్నారు. నాకు ఎలాంటి సంబంధం లేని వాటిని నాపై నెట్టి నన్ను ఆబాసు పాలు చేసి వారు రాజకీయం చేయాలని అనుకుంటున్నారని అలాంటి పప్పులు ఇక్కడ ఉడకవని, జలదంకి మండలం గట్టుపల్లి కి చెందిన ప్రసాద్ నాయుడు హత్య కేసు వెనుక ఎవరు ఉన్న ఉపేక్షించేది లేదని, ఇప్పటికే ముద్దాయిలు జైలుకు వెళ్లారని,ఎమ్మెల్యే తెలిపారు. జామాయిల్,ఎర్ర చందనం, నరికిన వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగిందని, ఆ విషయం పోలీసు వారిని అడిగితే చెప్తారు అన్నారు. భయం, పక్షపాతం లేకుండా అందరికీ న్యాయం చేస్తున్నానని, నన్ను భయపెట్టాలని చూస్తే, వారిని పారిపోయే విధంగా చేస్తానని, నేను ఎక్కడికి వెళ్ళనని 25 సంవత్సరాలపాటు ఉదయగిరి అభివృద్ధిలో భాగమై, ఎంతోమంది జీవితాలను మారుస్తానని తెలిపారు. అంతకుముందు తెలుగుదేశం పార్టీ ద్వారానే చదువును పూర్తి చేశానని ఉద్యోగం సంపాదించుకున్నానని, పార్టీ విధేయుడుగా వచ్చి, పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,మంత్రి నారా లోకేష్ కు,మంత్రివర్గానికి మరియు సహచర ఎమ్మెల్యేలకు జిల్లా నాయకులకు,ధన్యవాదాలు తెలియజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మేకపాటి శాంత కుమారి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి,మాజీ జెడ్పి చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఎల్ సి రమణారెడ్డి, ఎనిమిది మండలాల కన్వీనర్లు, మాజీ కన్వీనర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను పోలియో నుండి కాపాడుదాం

### పోలియో చుక్కలు వేయిద్దాం ..
### శాశ్వతంగా పోలియోను తరిమేద్దాం..
### మాజీ జడ్పీటిసి సభ్యులు దామా మహేశ్వరరావు..

**ఉదయగిరి, డిసెంబర్ 20:**



రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ నేతృత్వంలో స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ అధ్యక్షతన నియోజకవర్గంలో నిర్వహిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమం డిసెంబర్ 21 న అనగా ఆదివారం నాడు ఉదయం నుండి పోలియో చుక్కలు కార్యక్రమం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జరుగుతుందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటిసి సభ్యులు దామా మహేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టిన పిల్లలు నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు వరకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని ప్రతి యొక్క తల్లిదండ్రులను కోరారు. పోలియో చుక్కలు వేయడం ద్వారా మన పిల్లలను అంగవైకల్యం నుండి శాశ్వతంగా కాపాడుకోవచ్చు అని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్నటువంటి ఈ కార్యక్రమం నియోజకవర్గంలోని అన్ని వైద్య ఆరోగ్య కేంద్రంలోనూ అలాగే ప్రతి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మన పిల్లలను (చిన్నారులను) పోలియో నుండి కాపాడుదాం శాశ్వతంగా పోలియోను సమాజం నుండి తరిమేద్దాం అని అన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మారినేని రామకృష్ణ..

**ఉదయగిరి (వరికుంటపాడు), డిసెంబర్ 20 :**



కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ నేతృత్వంలో స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ అధ్యక్షతన నియోజకవర్గంలో నిర్వహిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమం ఆదివారం ఉదయం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మారినేని రామకృష్ణ అన్నారు. పోలియో చుక్కలు కార్యక్రమం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టిన పిల్లలు నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు వరకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని ప్రతి యొక్క తల్లిదండ్రులను కోరారు. పోలియో చుక్కలు వేయడం ద్వారా మన పిల్లలను అంగవైకల్యం నుండి శాశ్వతంగా కాపాడుకోవచ్చు అని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్నటువంటి ఈ కార్యక్రమం నియోజకవర్గంలోని అన్ని వైద్య ఆరోగ్య కేంద్రంలోనూ అలాగే ప్రతి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు,తదితరులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మన పిల్లలను (చిన్నారులను) పోలియో నుంచి కాపాడుకుందాం పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని అన్నారు.

# సైన్స్ ఫెయిర్‌లో ఉత్తమ ప్రతిభకనపరచిన విద్యార్థులకు అభినందనలు

**రోళ్ల, డిసెంబర్ 20 :**
శ్రీ సత్యసాయి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ శనివారం బుక్కపట్టణంలో నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా లో నిర్వహించిన ఈ సైన్స్ ఫెయిర్‌లో వివిధ మండలాల నుండి 250 ప్రాజెక్ట్‌లు ప్రదర్శన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప సైన్స్ ఫెయిర్‌ని సందర్శించారు. వీటిలో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను వారు అభినందించారు. జిల్లాస్థాయి సైన్స్ ఫేర్ కు జిల్లా కలెక్టర్ ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ కు ఆహ్వానం పంపడంతో రామక్రిష్ణ అభినందోత్సవ సభలో అయన పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ


సైన్స్ ఫేర్‌ను తిలకిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ

# స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు

**అగళి, డిసెంబర్ 20 :**
అగళి,మధూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు సంబంధిత క్లస్టర్ లలోని పాఠశాలల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ పాఠశాలల్లోని అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు కేజీబీవీ,ఏపీ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశం క్లస్టర్ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో అజెండా అంశాలను సెషన్ల వారిగా సంక్షిప్తంగా వివరించారు. అలాగే మండల విద్యాధికారులు సమావేశాన్ని సందర్శించారు. ఇందులో ముఖ్యంగా లాంగ్ ఆబ్జెంట్స్ గురించి, మెగా పీటీమ్,జీ ఎఫ్ ఎల్ ఎన్ 75 డేస్ ప్రోగ్రామ్ గురించి, ఎస్ఎస్సి 100 డేస్ ప్రోగ్రామ్ గురించి వివరించారు. అలాగే 100 డేస్ ప్రోగ్రామ్ లో ఉదయ 8 -9 స్టడీ అవర్స్ సాయంత్రం 4-5 వరకు స్టడీ అవర్స్ ప్రతి రోజూ జరపాలని తెలియజేశారు. ఈ సమావేశాలలో మండలంలోని అన్ని పాఠశాల ల ప్రదానోపాధ్యాయులు పాల్గొన్నారు.


అగళి క్లస్టర్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఓ -2 చంద్రశేఖర్ నాయుడు


మధూడి క్లస్టర్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఓ -2 చంద్రశేఖర్ నాయుడు

# ముస్తాబు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, డిసెంబర్ 20 :**
రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతను పెంచే ఉద్దేశంతో స్కూళ్లు, కాలేజీల్లో 'ముస్తాబు' కార్యక్రమం చేపట్టింది. కదిరి పట్టణం గురుకులం ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల నందు ముస్తాబు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు తమ పాఠశాల ప్రాంతాలని పరిశుభ్రంగా ఉంచుకోవడం, విద్యార్థులకు చేతులు కడిగే పద్ధతుల గురించి వివరించడం,సబ్బు లేదా హ్యాండ్ వాష్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

# పాఠశాలల సందర్శన

*ఎంఇఓ శ్రీధర్ ..*

**రోళ్ల, డిసెంబర్ 20 :**
100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఎం ఇ ఓ శ్రీధర్ అలుపనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాలను ఉదయం 8:20 సమయానికే సందర్శించారు. ఫీజికల్ సైన్స్ క్లాస్ లో 41 మంది స్టూడెంట్స్ కు గాను 37 మంది హాజరు గమనించి, అందరూ సకాలం లో హాజరై మంచి ఫలితాలను సాధించాలని సూచించారు. అదేవిదంగా గురుకుల పాఠశాలను ఎ ఇఓ శ్రీధర్ సందర్శించారు. ఇందులో భాగంగా గురుకుల పాఠశాలలో ప్రతి రోజు ఉదయం 5 గంటల నుండే పదవ తరగతి స్టడీస్ ప్రారంభం అయి రాత్రి 10- 30 గంటలకు ముగుస్తుంది అని గమనించారు, అంతే కాకుండా 100 డేస్ ప్లాన్ యాక్షన్ లో భాగంగా పదవ తరగతి కార్యచరణ రోజువారీగా జరుగుతున్నదా లేదా అని పరిశీలించారు. గురుకుల పాఠశాలలో పదో తరగతి హాజరు 88 మంది విద్యార్థులకు గాను 83 మంది విద్యార్థులు హాజరు అయ్యారు, మిగిలిన 5మంది విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న శ్రేష్ట పరీక్షకు హాజరు కావడం జరిగిందని ఎం ఇ ఓ శ్రీధర్ పరిశీలించారు. ఇందులో బాగంగా ప్రిన్సిపాల్ ఆర్ మైలారప్ప ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


అలుపనపల్లి పాఠశాలలో జరుగుతున్న స్టడీ అవర్స్‌ను పరిశీలిస్తున్న ఎం ఇ ఓ శ్రీధర్


పదవ తరగతి విద్యార్థులు రాస్తున్న పరీక్షను పరిశీలిస్తున్న ఎం ఇ ఓ శ్రీధర్


ఎ హిందూ సమ్మేళన సభలో మాట్లాడుతున్న పీఠాధిపతులు శ్రీ శ్రీ వీరభద్ర శివాచార్య మహా స్వామీజీ, రామకృష్ణ సేవ ఆశ్రమం శ్రీ స్వామి జపానంద మహారాజ్ .సభకు హాజరైన హిందూ బంధువులు

# అన్ని ధర్మాల కన్నా హిందూ ధర్మం గొప్పది

శ్రీశ్రీ వీరభద్ర శివాచార స్వామీజీ,,
శ్రీ జపానంద మహారాజ్ స్వామీజీ కి స్వాగతం.
మహిళలు కళాశాలతో ఊరేగింపు.

**అమరాపురం, డిసెంబర్ 20:**
ప్రపంచంలో ఉన్న అన్ని మతాల ధర్మాల కన్నా హిందూ మతం పురాతనమైనదని గొప్ప వ ధర్మమని ముఖ్య అతిథులు కర్ణాటక రాష్ట్రం తుంకూరు జిల్లా సిద్ధరబెట్ట బాలే వన్నూరుశాఖ మఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ వీరభద్ర శివాచార్య స్వామీజీ పేర్కొన్నారు. అమరాపురంలో శనివారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. దీప ప్రజ్వలన అనంతరం సభలో స్వామీజీ మాట్లాడుతూ హిందువులు తమ ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు. దేవాలయలను సందర్శించాలని, తమ పిలలు హిందూ ధర్మం ఆచరించేలా చేయాలన్నారు. కుటుంబ విలువలను కాపాడుతూ పిల్లలు వృద్ధ తల్లితండ్రులను గౌరవించేలా మానవతా విలువలు నేర్పాలన్నారు. కొంతమంది పిల్లలు విదేశాలలో ఉద్యోగాలు చేస్తూ తల్లితండ్రులను అనాథాశ్రమాలలో వదిలి వేస్తున్నారని ఇలా చేయడం వల్ల పితృ ద్రోహం కలుగుతాయని తెలిపారు. పిల్లలను బాగా చదివిస్తూనే వారికి హిందూ ధర్మం గురించి పెద్దలను గౌరవించడం గురించి తెలపాలన్నారు. పిల్లలకు మంచి విద్యాభ్యాసం చేయిస్తే ఆ కుటుంబం అంతా సుఖంగా ఉంటుందన్నారు. హిందువులంతా ఐక్యమత్యంతో సంఘటితంగా మెలగాలని తెలిపారు.
పావగడ రామకృష్ణ సేవ ఆశ్రమం శ్రీ స్వామి జపానంద మహారాజ్, స్థానిక అధ్యక్షులు ఏ. ఎం. శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ హిందూ ఆచారాలు సాంప్రదాయాలు కొనసాగించాలని సూచించారు ఆర్ఎస్ఎస్ సంస్థ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అమరాపురంలో హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన సభ నిర్వహించడం అభినందియమని అన్నారు. క్షేత్ర కార్యవాహ, ప్రధాన వక్త యన్ .తిప్పేస్వామి మాట్లాడుతూ సనాతన ధర్మం ఎంతో గొప్పదని, హిందూ సమాజ నిర్మాణానికి ఏకం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోహిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

***మహిళలు కళాశాలతో ఊరేగింపు..***
తొలుత పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీరభద్ర శివాచార్య స్వామీజీ, పావగడ శ్రీ జపానంద మహారాజ్ కి విశ్వహిందూ పరిషత్ నాయకులు స్వాగతం పలికారు. మహిళలు కలశాలతో ఊరేగింపుగా శ్రీ సరస్వతీ విద్యా మందిరం వేదిక వద్దకు చేరుకున్నారు.


దీప ప్రజ్వలన చేస్తున్న సిద్ధర బెట్ట శ్రీ శ్రీ వీరభద్రశివచార్య స్వామీజీ శ్రీ స్వామి జపానంద మహారాజ్



ఊరేగింపుగా వస్తున్న సిద్ధర బెట్ట బాలేవన్నూరు శాఖ మఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ వీరభద్ర శివాచార స్వామీజీ శ్రీ రామకృష్ణ సేవ ఆశ్రమం శ్రీ స్వామి జపానంద మపరాజ్ . ఊరేగింపులో పాల్గొన్న మహిళలు. చిన్నపిల్లల భరతనాట్య ప్రదర్శన

# బాలుర గురుకుల పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమం

## పర్యవేక్షించిన ఎం ఇ ఓ శ్రీధర్ ..

**రోళ్ల, డిసెంబర్ 20 :**
బాలుర గురుకుల పాఠశాలల్లో శనివారం ఉదయం " ముస్తాబు " కార్యక్రమాన్ని ఎంఇఓ శ్రీధర్ ప్రారంభించారు. ఈ ముస్తాబు కార్యక్రమంలో భాగంగా బాలుర గురుకుల పాఠశాలల్లో తరగతి గది ముందు ఒక అద్దం ఏర్పాటు చేసి ఒక దువ్వెన, గోళ్ళు కత్తిరించుట కొరకు నైల్ కట్టర్ ఏర్పాటు చేశారు. ప్రతి విద్యార్థి శుభ్రమైన యూనిఫాం ధరించాలని చెప్పులు వేసుకొవాలన్నారు. గోర్లు కత్తిరించుకోవాలని జుట్టును సరిగా దువ్వుకోవాలని సూచించారు. ముఖం, చేతులు శుభ్ర పరచుకొనుట,టాయిలెట్ తర్వాత భోజనం ముందు సబ్బుతో చేతులు కడుక్కోవాలన్నారు. శనివారం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో " లినో బ్యాగ్ డే " పాటించవలెనని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10 వ తరగతి విద్యార్థులు తప్ప 1 నుండి 9 వ తరగతి వరకు అందరు విద్యార్థులు ఎటువంటి బాగ్స్ గానీ పుస్తకాలు గానీశనివారం పాఠశాలకు తీసుకురాకూడదని ఎం ఇ ఓ శ్రీధర్ విద్యార్థులకు తెలియజేసారు. 100 డేస్ ఎస్ఎస్సి యాక్షన్ ప్లాన్ లో భాగంగా విద్యార్థులు అందరూ తప్పక హాజరై పరీక్షలు వ్రాసే విధంగా తగు చర్యలు తీసుకోవలన్నారు. పరీక్షా పత్రాలను సంబందిత ఉపాధ్యాయులు మూల్యాంకనం చేసి మార్కులు ఆన్లైన్ లో విధిగా నమోదు చేయాలన్నారు. జి ఎఫ్ ఎల్ ఎన్ -75 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా విద్యార్థులు అందరూ స్ట్రీమ్ నుండి ఎస్ కె వై కి చేరే విధంగా విద్యార్థులకు ప్రణాళిక లో ఇవ్వబడిన అంశాల మేరకు తగు తర్ఫీదు ఇవ్వాలని శ్రీధర్ ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులు కు తెలియజేసారు. ఈ ముస్తాబు కార్యక్రమం లో బాగంగా రోళ్ళ మండలం ఎం ఇ ఓ శ్రీధర్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ మైలారప్ప ఉపాధ్యాయ బృంద పాల్గొన్నారు.


విద్యార్థులతో ఎం ఇ ఓ శ్రీధర్ ఉపాధ్యాయులు


విద్యార్థులకు సూచనలు ఇస్తున్న ఎం ఇ ఓ శ్రీధర్.

# కదిరి పోలీస్ స్టేషన్‌కు 8 నూతన వాహనాలు

**కదిరి, డిసెంబర్ 20 :**
కదిరి పట్టణం శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధానంలో పోలీస్ వారి 8 నూతన వాహనాలను పూజ కార్యక్రమం నిర్వహించారు. సర్వమత ప్రార్థనలు చేసి సుమారు 1.2 కోట్లతో కొనుగోలు చేసిన స్కార్పియో క్లాసిక్, 7 బులెరో న్యూయో, 2 డ్రోన్స్, 1నైట్ విజన్, 1డే విజన్ డ్రోన్స్‌ను పోలీస్ సిబ్బందికి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురాణ,డీఎస్పీ శివనారాయణ స్వామి, సర్కిల్ ఇన్స్పెక్టర్స్ నారాయణ రెడ్డి, నిరంజన్ రెడ్డి,నాగేంద్ర, సబ్ ఇన్స్పెక్టర్లు బాబ్జన్,గోపి, దాతలు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పివి పవన్ కుమార్ రెడ్డి, కేసి విఆర్ కన్స్ట్రక్షన్ కే.సురేష్ రెడ్డి, ఎన్ ఎస్ పి ఆర్ భాస్కర్ రెడ్డి, ఇతైన ప్రాపర్టీస్ మను, జె.కె.ఎం.ఎన్ డెవలపర్స్ కృష్ణమోహన్ నాయుడు, రాజ్ పత్ ఇన్రా కాన్ ప్రైవేట్ లిమిటెడ్ దక్నా, తదితరులు పాల్గొన్నారు .



# ఇజితిమ ఏర్పాట్ల పరిశీలన

**కదిరి, డిసెంబర్ 20 :**
కదిరి పట్టణంలో డిసెంబర్ 27,28, తేదీల్లో జరగబోతున్న అనంతపురము, హిందూపురం, గోరంట్ల, పెనుకొండ, ధర్మవరం, పుట్టపర్తి, కళ్యాణదుర్గం, రాయదుర్గం, కదిరి ఇజితిమ ప్రాంగణాన్ని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సందర్శించారు విద్యుత్ అంతరాయం లేకుండా వాహన దారులకు ఇబ్బంది లేకుండా బైపాస్ రోడ్డు పై,ఇజితిమ ప్రాంగణంలో వీధి దీపాలు,హైమస్ లైట్స్ ఏర్పాటు చేసి ఇజితిమకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ గారు,అధికారులు, ముస్లిం మత పెద్దలు ఇజితిమ నిర్వాహకులు పాల్గొన్నారు.



# డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ

**కదిరి, డిసెంబర్ 20 :**
కదిరి పట్టణంలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. "మాదక ద్రవ్యాలు వ్యక్తిని కాదు, కుటుంబాన్ని కాదు, సమాజాన్నే నాశనం చేస్తాయి. డ్రగ్-ఫ్రీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో మీరూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, డ్రగ్స్ వ్యతిరేకంగా తమ సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. మానవహారంగా ఏర్పడి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది,వివిధ కళాశాలల విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు, యువత, పలు సంస్థల సభ్యులు,ఎక్సైజ్, తదితర అధికారులు,ఇతర అనేక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.





# బిర్యానీ పాత్రలో సంపూర్ణేష్ బాబు



నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి ఒక షాకింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో 'బర్నింగ్ స్టార్' సంపూర్ణేష్ బాబును ఒక సరికొత్త ఊర మాస్ అవతారంలో శ్రీకాంత్ ఓదెల చూపించబోతున్నాడు. ఎప్పుడూ తనదైన కామెడీతో నవ్వించే సంపూర్ణేష్ బాబును దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పూర్తిగా మార్చేశాడు. 'ది ప్యారడైజ్' చిత్రంలో సంపూ 'బిర్యానీ' అనే మాస్ పాత్రను పోషిస్తున్నారు. శుక్రవారం విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌లో సంపూర్ణేష్ బాబు ఒంటి నిండా రక్తపు మరకలతో, భుజాన గొడ్డలి వేసుకుని, బీడీ తాగుతూ చాలా సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన కళ్లలో కనిపిస్తున్న క్రూరత్వం చూస్తుంటే, ఇందులో ఆయన కేవలం కామెడీకి పరిమితం కాకుండా ఒక పవర్‌ఫుల్ పాత్ర చేస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో హీరో నాని (జడల్) కి అత్యంత సన్నిహితుడైన స్నేహితుడిగా, ప్రాణమిచ్చే నమ్మకస్థుడిగా 'బిర్యానీ' పాత్ర ఉండబోతోంది. ఈ పాత్ర కోసం సంపూర్ణేష్ బాబు చాలా బరువు తగ్గి, తన బాడీ లాంగ్వేజ్‌ను కూడా పూర్తిగా మార్చుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన సినిమాల్లో పాత్రలను చాలా సహజంగా, గంభీరంగా చూపిస్తారు. 'దసరా'లో కమెడియన్లను కూడా సీరియస్ పాత్రల్లో చూపించినట్లుగానే, ఇప్పుడు సంపూ లోని యాక్షన్ యాంగిల్‌ను బయటకు తీయబోతున్నారు. 'హైదరాబాద్ నేపథ్యంలో సాగే కథలో 'బిర్యానీ' లేకుండా ఉండదు' అంటూ ఈ పాత్రను ఇంట్రడ్యూస్ చేసిన తీరు వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో నానితో పాటు, మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ఈ సినిమా 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో (తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్) గ్రాండ్‌గా విడుదల కానుంది.

# సామాజిక సందేశంతో వస్తున్న దండోర




గ్రామీణ నేపథ్యంలో సాగే సందేశాత్మక చిత్రాలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారన్న విషయం తెలిసిందే. తాజాగా అదే కోవలో తెలంగాణ సంస్కృతి, సామాజిక అంశాల కలబోతగా వస్తున్న చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో విడుదల చేస్తుండటం సినిమాపై మరింత అంచనాలను పెంచింది. విదేశాల్లో కూడా ఈ సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది. సుమారు 200కు పైగా థియేటర్లలో ప్రదర్శితం కాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి, ఈ నెల 23నే అక్కడ ప్రీమియర్స్ పడనున్నాయి. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా వారం కూడా లేకపోవడంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.
గ్రామాల్లో ఇంకా కులం అడ్డుగోడలు తొలగిపోలేదని ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ప్రారంభంలోనే ఊరి బయట శవాన్ని మోసుకెళ్తున్న దృశ్యాలు, 'మన చావు పుట్టుకలన్నీ ఈ ఊరి బయట రాసిండ్రా ఆ దేవుడు..' అనే డైలాగ్ ఈ సినిమాలో ఉన్న సామాజిక కోణాన్ని ఎత్తి చూపుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మానికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందుమాధవి, రాధ్య, అదితి భావరాజు వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. మార్క్ కె. రాబిన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తెలంగాణ మట్టి వాసనతో కూడిన కథలను ఇష్టపడే వారికి 'దండోరా' ఒక మంచి అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

# వెన్నులో వణుకు పుట్టించేలా ఈషా



త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రానున్న హారర్ థ్రిల్లర్ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. ఆ హారర్ థ్రిల్లర్ డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో విడుదలకు మందు ఆసక్తికరమైన వీడియోను టీమ్ పంచుకుంది. ఆత్మ అంటే అదేనేమో అంటూ హీరోయిన్ చెప్పే డైలాగు భయపెట్టేలా ఉంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' వంటి వరుస కల్ట్ హిట్స్ అందించిన సక్సెస్‌ఫుల్ జోడీ బన్నీ వాస్, వంశీ నందిపాటి. కలిసి ఇప్పుడు ప్రేక్షకులకు ఒక క్రేజీ హారర్ అనుభూతిని పంచడానికి సిద్ధమయ్యారు. వీరి సరికొత్త హారర్ థ్రిల్లర్ 'ఈషా' డిసెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ చిత్రం గురించి మేకర్స్ తాజాగా 'వార్నింగ్ వీడియో' పేరిట ఒక ఆసక్తికరమైన వీడియోను విడుదల చేశారు. సాధారణంగా హారర్ సినిమాలకు ట్రైలర్లు రావడం సహజం, కానీ ఇలా ప్రత్యేకంగా హెచ్చరిక వీడియో రావడం హారర్ జానర్‌లోనే ఇదే తొలిసారి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఆత్మలు, దెయ్యాలు లేవని బలంగా నమ్మే కొందరు స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలోని మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎండగట్టాలని వారు భావిస్తారు. ఈ క్రమంలో వారికి పృథ్వీరాజ్ (బబ్లూ) నుంచి ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..?' అంటూ ఆయన విసిరే ఛాలెంజ్‌తో ఈ స్నేహితుల బృందం ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. మనుషుల్లాగే కొన్ని స్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి.. కాలక్రమేణా అవి ఆత్మలకు నిలయాలుగా మారుతాయని దర్శకుడు శ్రీనివాస్ మన్నె ఇచ్చిన వార్నింగ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. ట్రైలర్ మరియు ఈ వార్నింగ్ వీడియోలో కనిపించిన విజువల్స్ భయానకంగా ఉన్నాయి. ముఖ్యంగా పాడుబడిన బంగ్లా, క్షుద్ర పూజల సెటప్, బ్లూ అండ్ డార్క్ థీమ్ విజువల్స్ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి.సంతోష్ లైటింగ్, ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాలోని భయాన్ని రెట్టింపు చేస్తున్నాయి. ఈ చిత్రంలో ఉండే సడన్ ట్విస్ట్‌లు చూసి భయపడే అవకాశం ఉన్నందున, గుండె బలహీనంగా ఉన్నవారు ఈ సినిమా చూడకూడదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇందులో త్రిగుణ్, అఖిల్ రాజ్ హీరోలుగా నటించగా, హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటించింది.


# ఆ ఘటనలు తలుచుకుంటేనే భయం



బాలీవుడ్‌తో పాటు సౌత్ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. సినీ రంగంలో తన ఇరవై ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న వివక్ష అలాగే బాడీ షేమింగ్ గురించి ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆ రోజులు గుర్తుకు వస్తే ఇప్పటికీ తన గుండె ఆగిపోయినంత పని అవుతుందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా 2000వ దశకం చివరలో ఆర్థిక ఇబ్బందుల వలకొన్ని దక్షిణాది సినిమాల్లో నటించాల్సి వచ్చిందని, అప్పుడు షూటింగ్ సెట్స్‌పై ఉన్న పరిస్థితులు అత్యంత దారుణంగా ఉండేవని ఆమె పేర్కొన్నారు. ఒక చిన్న ఊరిలో జరిగిన షూటింగ్ సమయంలో సెట్ అంతా మగవారే ఉండేవారని, అక్కడ తన శరీరాకృతి గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసేవారని రాధిక వెల్లడించారు. సెట్‌లో ఉన్నవాళ్లు నా బమ్స్ మరియు బ్రెస్ట్స్ దగ్గర ప్యాడింగ్ పెంచమని అడిగేవారు. 'అమ్మా.. మోర్ ప్యాడింగ్' అని పిలిచేవారు. ఆ మాటలు విన్నప్పుడు తనకు నవ్వాలో ఏడవాలో అర్థమయ్యేది కాదని రాధికా వాపోయింది. అప్పట్లో తనకు రక్షణగా మేనేజర్లు, ఏజెంట్లు ఎవరూ లేకపోవడంతో ఒంటరిగా ఆ మానసిక వేదనను అనుభవించానని, ఆ పరిస్థితులు తనను ఇప్పటికీ మానసిక గాయానికి గురిచేస్తాయని ఆవేదన చెందారు. హిందీ పరిశ్రమలో కూడా కొందరు ప్రభావవంతమైన వ్యక్తుల ప్రవర్తన నచ్చక తానంతట తానే పెద్ద ప్రాజెక్టుల నుంచి తప్పుకున్నానని, ఒకవేళ వారి పేర్లు బయటపెడితే ప్రపంచమంతా షాక్ అవుతుందని ఆమె తెలిపింది. పరిశ్రమలో ఉన్నత స్థాయిలో ఉన్న మహిళలు కూడా వ్యవస్థను మార్చడానికి ప్రయత్నించకపోవడం విచారకరమని అభిప్రాయపడిన రాధికా ఆప్టే, ప్రస్తుతం తన తాజా చిత్రం 'సాలీ మొహబ్బత్' జీ5లో స్ట్రీమ్ అవుతున్న సందర్భంగా ఈ విషయాలను పంచుకుంది.

# నెట్‌ఫ్లిక్స్‌లోకి వస్తున్న ఆంధ్రా కింగ్ తాలూకా

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'.. తెలుగు సినీ అభిమాని కథగా నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా విడుదలై నెల కూడా తిరక్కుండానే ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 25 నుంచి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విషయాన్ని తెలుపుతూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సూర్య(ఉపేంద్ర) పేరుమోసిన సూపర్‌స్టార్. అశేషమైన అభిమానుల అతని సొంతం. అయితే.. తనకు బ్యాడ్ పిరియడ్ నడుస్తూ ఉంటుంది. విడుదలైన సినిమాలన్నీ ఎ÷–లాపులవుతుంటాయి. ఈ క్రమంలో సూర్య వందవ చిత్రం షూటింగ్ మధ్యలోనే ఆగిపోతుంది. చిత్రాన్ని నిర్మించలేనని నిర్మాత చేతులెత్తేస్తాడు. ఓ మూడు కోట్లు ఉంటే సినిమా పూర్తవుతుంది. ఆ మూడు కోట్ల కోసం సూర్య ప్రయత్నాలు మొదలుపెడతాడు. ఈ క్రమంలో ఓ నిర్మాతను డబ్బు అడుగుతాడు. అతను తన కొడుకు హీరోగా పరిచయం అవుతున్న సినిమాలో తండ్రి పాత్ర వేస్తే డబ్బు సర్దుతానంటాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినా డబ్బు సమకూరకపోవడంతో చివరికి ఆ నిర్మాత పెట్టిన షరతుకి ఓకే చెప్పాలనుకుంటాడు. తన నిర్ణయాన్ని ఆ నిర్మాతకు చెప్పేలోపే సూర్య అకౌంట్‌లో మూడు కోట్లు పడతాయి. ఆ డబ్బు ఎవరు వేశారో సూర్యకు అర్థం కాదు. రాజమండ్రి దగ్గర్లోని ఓ పల్లెటూరి కుర్రాడు ఆ మూడు కోట్లు వేశాడని తెలిసి సూర్య షాక్ అవుతాడు. అతను తన అభిమాని తెలుసుకున్న సూర్య.. అతన్ని కలవాలని బయలు దేరతాడు? మరి సూర్య అభిమానిని కలిశాడా? ఓ పల్లెటూరి కుర్రాడికి ఈ మూడు కోట్లు ఎలా వచ్చాయి? అసలు ఆ కుర్రాడెవరు? అతని కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ..




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.